జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 291 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### జనసేన ఆవిర్భావ వేడుకలపై

# కీలక నిర్ణయం

మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు

పవన్ ప్రతిపాదన మేరకు నిర్ణయం

జనసేన ఘన విజయం తర్వాత తొలి ఆవార్భావ వేడుకలు



జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించి ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 14న జనసేన ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను జనసేనాని పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన కీలకపాత్రను పోషించింది. ఘన విజయం తర్వాత మొదటి ఆవిర్భావ సభ కావడంతో... సభకు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.



## ప్రత్యేక హోల్డింగ్ జోన్లను ఏర్పాటు

- ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటన... రైల్వే శాఖ కీలక నిర్ణయం
- అత్యధిక రద్దీ కలిగిన 60 స్టేషన్లలో శాశ్వత హోల్డింగ్ జోన్ల ఏర్పాటు
- స్టేషన్లలో రద్దీ నియంత్రణకు ఏఐని వినియోగించుకోనున్న రైల్వే శాఖ

### దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలే కాదు...

# ప్రధాన ఆదాయ వనరులు



దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు

తిరుపతిలో సీఎం చంద్రబాబు

తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో ప్రారంభించిన సీఎం చంద్రబాబు

టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని వ్యాఖ్యలు

**తిరుపతి**

తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు (ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో)ను ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్నారని చంద్రబాబు కొనియాడారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని, దేశంలో యువత ఎక్కువగా ఉండడం మనకు మరో అదృష్టమని అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో ఒకటి లేదా రెండో స్థానానికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. టెక్నాలజీ సాయంతో ఆలయాల్లో కార్యక్రమాలు సులభతరం అవుతున్నాయని అన్నారు. దేవుడి పేరిట సమాజానికి సేవ చేసేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. దేవుడికి సేవ చేయడం అన్నిటి కంటే ఎంతో గొప్పది అని పేర్కొన్నారు. తిరుమల బాలాజీ అంటే కోట్ల మంది భక్తులకు నమ్మకం, ప్రగాఢ విశ్వాసం అని వివరించారు. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచామని వెల్లడించారు. ఏడు నెలల్లోనే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రాష్ట్రంలోని అర్చకులకు వేతనాలు, వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రముఖ ఆలయాలకు కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాల నిర్వహణ - మిగతా3లో

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి

52 కోట్ల మంది పుణ్య స్నానాలు

ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు

జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా

ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం



### మహాకుంభమేళాలో మంత్రి లోకేష్

## దంపతుల పుణ్యస్నానాలు



**అమరావతి**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు లోకేష్ దంపతులు. ఆపై పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద - మిగతా3లో



సంకెళ్లతో మోదీ కార్టూన్..

## తమిళ వెబ్ పత్రికపై కేంద్రం వేటు

- భారతీయ వలసదారులకు సంకెళ్లు వేసి పంపుతున్న అమెరికా
- ట్రంప్ ముందు మోదీ సంకెళ్లతో కూర్చున్నట్టు కార్టూన్ ప్రచురించిన 'వికటన్'
- కేంద్ర సమాచార మంత్రికి ఫిర్యాదు చేసిన తమిళనాడు బీజేపీ చీఫ్

### ఇది ప్రజాస్వామ్య

# ప్రభుత్వమేనా?

వల్లభనేని వంశీకు వైఎస్ జగన్ పరామర్శ

టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా?

సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్ట్?

**తాడేపల్లి**

రేపు (మంగళవారం) వల్లభనేని వంశీని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు. కూటమి నేతల అక్రమ కేసులో అరెస్టయిన వంశీ ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ నేపథ్యంలో వైఎస్ జగన్ ఇప్పటికే ఆయన సతీమణి పంజకశ్రీని ఫోన్‌లో పరామర్శించారు. రేపు విజయవాడ జిల్లా జైలుకు వెళ్లి పరామర్శించనున్నారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ అరెస్ట్, కొఠారు అబ్బయ్య చౌదరిపై పెట్టిన అక్రమ కేసు వ్యవహారంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ.. అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని కూటమి ప్రభుత్వంపై మండిడ్డారు. వంశీ విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై - మిగతా3లో



## ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జై రాం రమేష్

అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయం

దానితో పార్టీకి సంబంధం లేదు

శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదు

## పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ..
# ఫైన్ విధించిన కోర్టు

ఇండియాలో పలువురు నేతలు ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేయడం సర్వసాధారణం. అదే పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేస్తే మాత్రం తీవ్రంగా పరిగణిస్తారు. కానీ ఇలాంటి అబద్ధపు ఆరోపణలు పార్లమెంటులో చేయడం ఇతర దేశాల్లో నేరంగా పరిగణిస్తారు. ఈ క్రమంలోనే సింగపూర్‌లో భారత సంతతికి చెందిన ప్రతిపక్ష నేత ప్రీతమ్ సింగ్‌ను పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధం చెప్పిన ఆరోపణలపై కోర్టు దోషిగా నిర్ధారించింది. దీనికి సంబంధించి ఆయనకు 14,000 సింగపూర్ డాలర్లు (దాదాపు 9 లక్షల రూపాయలు) జరిమానా విధించింది.



**జైలు శిక్ష లేదా..**

సింగపూర్ రాజ్యాంగం ప్రకారం ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెప్పినట్లైతే ఆయనకు కనీసం ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తారు. లేదంటే కనీసం 10,000 సింగపూర్ డాలర్ల జరిమానా విధించబడుతుంది. ఈ విధంగా శిక్ష పొందిన ఎంపీ తన సీటును కూడా కోల్పోయే ఛాన్సుంది. దీంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడు అవుతారు. అయితే ఈ ఎంపీకి జరిమానా తక్కువ ఉండటం వల్ల వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేసేందుకు ఛాన్స్ ఉందని అక్కడి ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో ఈ కఠినమైన శిక్ష నుంచి భారత సంతతి సింగపూర్ ఎంపీ తప్పించుకోగలిగాడు. దీంతోపాటు ఆయన వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేయవచ్చు.

**ఇండియాలో మాత్రం..**

సింగపూర్‌లో 48 ఏళ్ల మాజీ వర్కర్స్ పార్టీ ఎంపీ రయీస్ ఖాన్‌పై ఆయన 2021లో తప్పుడు ఆరోపణలు చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ విషయంపై పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు ప్రారంభించి, ఆయన అబద్ధపు ఆరోపణలు చేశారని నిర్ధారించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంట్లలో అబద్ధం చెప్పిన విషయంలో రూల్స్ వేర్వేరుగా ఉన్నాయి. భారతదేశంలో ఎవరైనా ఎంపీ ఉద్దేశపూర్వకంగా అబద్ధం చెప్పినట్లయితే, అది రుజువైతే, అతనిని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయవచ్చు. తీవ్రత ఆధారంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు.

**ఇతర దేశాలలో ఎలాగంటే..**

బ్రిటిష్ పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేయడం నేరంగా పరిగణిస్తారు. ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెబితే, అతనిపై జరిమానా, జైలు శిక్ష లేదా సభ్యత్వం రద్దు చేయడం వంటి తీవ్రమైన శిక్షలు ఉంటాయి. బ్రిటన్‌లో పార్లమెంటరీ కార్యకలాపాలను మోసం చేయడం చాలా తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. అమెరికా పార్లమెంటులో కూడా అబద్ధం చెప్పడం తీవ్రమైన నేరంగా ఉంటుంది. పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ నేరపూరిత అభియోగాలను ఎదుర్కొంటారు.

# ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

**న్యూఢిల్లీ:** భారత్ కు చైనా శత్రువు కాదంటూ ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తమకేమీ సంబంధం లేదని అంటోంది ఈ వ్యవహారంపై జాతీయ కాంగ్రెస్ పార్టీ. దీనిపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్ స్పందించారు. అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయమని, దానితో పార్టీకి సంబంధం లేదన్నారు. శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదని జై రాం రమేష్ క్లారిటీ ఇచ్చారు. చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఖచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్ అభిప్రాయాలు కావన్నారు. చైనా అతిపెద్ద విదేశాంగ, భద్రత విధానంతో పాటు మనకు ఆర్థిక సవాలుగా మిగిలిపోయింది అని జైరాం రమేష్ పేర్కొన్నారు. దీనికి తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు జై రాం రమేష్ కాగా, పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని సంచలన వ్యాఖ్యలు చేసిన శామ్ పిట్రోడో.. లేదంటే చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించని విధంగా ఉంటుందని హెచ్చరించారు.



భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడటం మానుకోవాలని సూచించారు. తొలినుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య శత్రుత్వాన్ని పెంచుతోందని శామ్ పిట్రోడా తాజాగా ఓ వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. చైనా నుంచి భారత్‌కు ఏం ముప్పుందో తనకు అర్థం కావడం లేదన్నారు. చైనా పట్ల మన దేశ వైఖరి మొదటిరోజు నుంచి ఘర్షణాత్మకంగానే ఉందన్నారు. ఇప్పటికైనా భారత్ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఇది కేవలం చైనా విషయంలోనే కాదని, ఇతర దేశాలకు కూడా వర్తిస్తుందని చెప్పారు. అమెరికా కూడా చైనాను శత్రువులా చూస్తూ భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోందని విమర్శించారు. గతంలో కూడా పలు అంశాలపై పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తాను ఇరకాటంలో పడి కాంగ్రెస్ పార్టీని కూడా ఇరకాటంలో పడేశారు. కాగా, భారత్,చైనా సంబంధాలు అంతంత మాత్రమే ఉన్న వేళ పిట్రోడా చైనాను ఎక్కువ చేసి చూపిస్తూ మాట్లాడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ నేతలు పిట్రోడాపై ఫైర్ అవుతున్నారు. దాంతో కాంగ్రెస్ దిగివచ్చింది. తమ పార్టీకి శామ్ పిట్రోడో వ్యాఖ్యలతో ఎటువంటి సంబంధం లేదంటూ జై రాం రమేష్ వ్యాఖ్యానించడం అందుకు ఉదాహరణ.

## జయలలిత ఆస్తులు తమిళ ప్రభుత్వానికే
# 4 వేల కోట్లు వరకు ఉంటుందని అంచనా

**చెన్నై :** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే అధినేత్రి దివంగత జయలలితకు సంబంధించిన ఆస్తులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ఈ నేపథ్యంలోనే 27 కేజీల జయలలిత బంగారు ఆభరణాలతోపాటు వజ్రాలు, వజ్రాల హారాలు, పచ్చలు, వెండి వస్తువులన్నీ కలిపి 3 భారీ ట్రంకు పెట్టెల్లో బెంగళూరు నుంచి చెన్నైకి చేరుకున్నాయి. ఈ ఆభరాణాల్లో 1.2 కిలోల బంగారు వడ్డానం, 1.5 కిలోల బంగారు ఖడ్గం, బంగారు కిరీటం, బంగారు పెన్ను తదితర వస్తువులు ఉన్నాయి. ట్రెజరీ బాక్సుల్లో మొత్తం రూ.2,20,384 పాత కరెన్సీ నోట్లను కూడా తీసుకొచ్చారు. ఈ నోట్లను తీసుకొని చెల్లుబాటయ్యే కరెన్సీని తమిళనాడు ప్రభుత్వానికి అందజేయాలని ఆర్బీఐని కోర్టు కోరింది. కోర్టు జప్తు చేసిన చీరలు, చెప్పులు ముందుగానే తిరిగి ఇచ్చేసిన విషయం తెలిసిందే.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జయలలిత 2014లో దోషిగా తేల్చారు. ఆమె ఆస్తులతోపాటు చెన్నై, తంజావూరు, చెంగల్‌పట్టు, తిరువళ్లూరు, తిరువారూరు, తూత్తుకుడిలో 1526.16 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఆరు కంపెనీల ఆస్తులను కూడా అధికారులు జప్తు చేశారు. ఆ తర్వాత హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే 2016లో రాష్ట్రానికి సంబంధించిన అప్పీలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగానే జయలలిత కన్నుమూశారు. జప్తు చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువను 913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది.అధికారులు జప్తు చేసినవాటిల్లో పొలాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 11,300 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీలు, 8 వీసీఆర్‌లు, 740 జతల పాదరక్షలు, 610 వెండి వస్తువులు, 27 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయి. 7,040 గ్రాముల 468 వజ్రఖచిత బంగారు ఆభరణాలతో కలిపి మొత్తం 1606 వస్తువులను ట్రంకు పెట్టెల్లో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియ శుక్రవారం జరిగింది. శనివారానికి ఆ రాష్ట్ర అధికారులు సరిచూసుకోవడంతో న్యాయసంబంధ వ్యవహారం పూర్తిగా ముగిసిందని కిరణ్ జవళి వివరించారు.బెంగళూరు పరప్పన అగ్రహార జైలులో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల చెప్పులు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు.





మేమే వారసులం.. మాకే ఆస్తులు అప్పగించాలి

తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు అత్యున్నత సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం కొట్టేసింది. అక్రమాస్తుల కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు, ఆస్తులు భద్రపరచడం, సిబ్బంది నియామకం తదితరాలకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.13 కోట్లు కర్ణాటకకు సమకూరినట్లు కర్ణాటక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ జవళి తెలిపారు.

## సంకెళ్లతో మోదీ కార్టూన్..
## తమిళ వెబ్ పత్రికపై కేంద్రం వేటు



రెండు రోజులుగా నిలిచిపోయిన 'వికటన్' ప్రసారాలు

సరైన పత్రాలు లేకుండా తమ దేశంలో నివసిస్తున్న వారిని వెనక్కి పంపుతున్న అమెరికా వారికి సంకెళ్లు వేస్తుండటం తీవ్ర విమర్శలకు కారణమైంది. ఇప్పటి వరకు భారత్ చేరుకున్న మూడు విమానాల్లోని వలసదారులకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఇంత జరుగుతున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెదవి విప్పకపోవడాన్ని ప్రశ్నిస్తూ తమిళనాడు డిజిటల్ మ్యాగజైన్ 'వికటన్' ఈ నెల 10న ప్రచురించిన కార్టూన్ తీవ్ర వివాదాస్పదమైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు మోదీ సంకెళ్లతో కూర్చున్నట్టుగా ఉన్న కార్టూన్‌ను ప్రచురించింది. ఇది మోదీని కించపరిచేలా ఉందంటూ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఈ నెల 15న కేంద్ర సమాచార మంత్రి ఎల్.మురుగన్‌కు, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గత రెండు రోజులుగా 'వికటన్' పోర్టల్ ప్రసారాలు నిలిచిపోయాయి. దీంతో స్పందించిన 'వికటన్' యాజమాన్యం.. వెబ్‌సైట్ బ్లాక్ కావడానికి గల కారణాలు తెలుసుకుంటున్నట్టు తెలిపింది. కేంద్ర సమాచార మంత్రిత్వశాఖను సంప్రదిస్తామని పేర్కొంది. మరోవైపు, వెబ్‌సైట్‌ను నిలిపివేయడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, తమిళిగ వెట్రి కళగం పార్టీ నేత, ప్రముఖ నటుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ తమిళనాడు చీఫ్ సెల్వపెరుంతగై సహా పలువురు ఖండించారు. బీజేపీ ఫాసిస్టు ధోరణికి ఇంతకుమించిన ఉదాహరణ అక్కర్లేదని దుమ్మెత్తి పోశారు.

## ఢిల్లీలో ప్రభుత్వాన్ని నడిపే
## సామర్థ్యం గల నేతలు బీజేపీలో లేరు

**బీజేపీ నుండి గెలిచిన ఎమ్మెల్యేల్లో ఎవరికీ పాలనా సామర్థ్యం లేదని చురక**


**48 మందిలో ఒక్కరిపై కూడా మోదీకి విశ్వాసం లేదన్న అతిషి**

**ప్రభుత్వాన్ని నడిపే సత్తా లేనివారు ప్రజల అభివృద్ధి కోసం ఎలా పని చేస్తారని ప్రశ్న**

ముఖ్యమంత్రి పదవిని చేపట్టి ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యం గల నేతలు ఎవరూ లేనందునే బీజేపీ ఇంకా అభ్యర్థిని ప్రకటించడం లేదని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషి ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దాదాపు పది రోజుల క్రితం వెలువడ్డాయి. విజయం సాధించిన బీజేపీ... సీఎం అభ్యర్థిని మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. ఈ నేపథ్యంలో అతిషి స్పందించారు. ఎన్నికల్లో గెలుపొందిన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒక్కరిపై కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విశ్వాసం లేదని విమర్శించారు. అందుకే కొత్త ముఖ్యమంత్రిని ప్రకటించడానికి బీజేపీ వెనుకడుగు వేస్తోందన్నారు. దేశ రాజధానిలోనే ప్రభుత్వాన్ని నడిపే సత్తాలేని వారు ఇక ప్రజల అభివృద్ధి కోసం ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. కాగా, ఈ నెల 20న కొత్త ప్రభుత్వం కొలువుదీరనుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

## చైనా మన శత్రువు కాదు..

**శామ్ పిట్రోడో మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: తరచు వివాదాస్పద వ్యాఖ్యలతో రాజకీయ దుమారం రేపే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించని విధంగా ఉంటుందని, చైనాను శత్రువుగా చూడటం భారత్ మానుకోవాలని సూచించారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ ఘాటుగా స్పందించింది. చైనా పట్ల కాంగ్రెస్‌కు ఉన్న అతిమోహానికి పిట్రోడా వ్యాఖ్యలు అద్దంపడుతున్నాయని పేర్కొంది. చైనా పట్ల భారత్ ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శిస్తోందని, ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకోవాలని పిట్రోడా సూచించారు. "చైనా నుంచి భారత్‌కు వచ్చే ముప్పు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. అమెరికా చైనాను తరచు శత్రువుగా పేర్కొంటూ భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోంది. ప్రస్తుతం అన్ని దేశాలు ఏకటాటిపైకి రావాల్సి సమయం ఆసన్నమైంది. ఘర్షణాత్మక వైఖరి అవసరం లేదు. మొదట్నించీ మనం అవలభింస్తున్న ఘర్షణాత్మక వైఖరి కొత్త శత్రువులను సృష్టిస్తోంది. భారత్‌కు సరైన మద్దతు దక్కడం లేదు. మనం ఈ వైఖరిని మార్చుకోవాలి. చైనాను శత్రువుగా ఊహించుకోవడం మానుకోవాలి" అని ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో శామ్ పిట్రోడా అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలిసి చైనా నుంచి ఎదురయ్యే ముప్పును అదుపు చేయగలరా అని అడిగిన ప్రశ్నకు శామ్ పిట్రోడా ఈ సమాధానం ఇచ్చారు.

మండిపడిన బీజేపీ

చైనాను శత్రువుగా చూడటం మానుకోవాలని, డ్రాగెన్ నుంచి వచ్చే ముప్పే ఏమిటో తనకు అర్థం కావడం లేదని శామ్ పిట్రోడా చేసిన వైఖ్యలపై బీజేపీ గట్టి సమాధానం ఇచ్చింది. చైనా పట్ల కాంగ్రెస్ అతిమోహానికి 2008లో చైనా కమ్యూనిస్టు పార్టీతో కుదుర్చుకున్న అవగాహనే (%మీఖ%) కారణమని విమర్శించింది. 40,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనాకు ధారాదత్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ డ్రాగెన్ నుంచి ముప్పును గుర్తించడం లేదని బీజేపీ జాతీయ ప్రతినిధి తుహిన్ సిన్హా అన్నారు. మరో నేత అజయ్ అలోక్ సైతం ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సలహాదారు శామ్ పిట్రోడా అని, చైనా పీపుల్స్ లిబరేషన్ పార్టీతో రాహల్ గాంధీ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని, యూఎన్ఎస్‌సీలో భారత్ సభ్యత్వాన్ని చైనాకు జవహర్‌లాల్ నెహ్రూ కట్టబెట్టారని, కాంగ్రెస్‌కు, చైనాకు మధ్య మైత్రీబంధం చాలా పాతదని చురకలు వేశారు.

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...

యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కోట్లాదిగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైన గత నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు అధికారులు వెల్లండించారు. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకూ 52 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. కాగా, జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా... ఈ నెల 26 వరకు కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 40 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.

## ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు



దేశ రాజధాని న్యూఢిల్లీలో రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లేందుకు ప్రయాణికులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో జరిగిన తొక్కిసలాటలో పదుల సంఖ్యలో మృతి చెందారు. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే స్టేషన్‌లలో రద్దీని నియంత్రించే ఉద్దేశంలో భాగంగా ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ సిద్ధమైనట్లుగా సమాచారం. దేశవ్యాప్తంగా అత్యధిక రద్దీ కలిగి ఉండే 60 రైల్వే స్టేషన్‌లలో శాశ్వత హెూల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్ర రైల్వే శాఖ నిర్ణయించినట్లుగా సమాచారం. రైల్వే స్టేషన్‌లలో రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేథ (ఏఐ)ని వినియోగించుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. ఈ మేరకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ప్రయాణికులు హెూల్డింగ్ ప్రాంతాల వద్దకు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకోసం గుర్తులు, ఆయా హెూల్డింగ్ ప్రాంతాలకు వెళ్లడానికి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయనున్నారు.

# ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా?

-మొదటిపేజీ తరువాయి

టీడీపీ వారు ఒత్తిడి తెచ్చి, తప్పుడు కేసు పెట్టించారంటూ సాక్షాత్తూ జడ్జిగారి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చి, అధికారపార్టీ కుట్రను బట్టబయలు చేస్తే, తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటకు వస్తున్నాయని తట్టుకోలేక, దాన్నికూడా మార్చేయడానికి చంద్రబాబుగారు దుర్మార్గాలు చేస్తున్నారు. సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్టు? వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా? ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా?. మీ కక్షలు తీర్చుకోవడానికి ఇన్నిరకాలుగా వ్యవస్థలను వాడుకుని దుర్మార్గాలు చేస్తారా? సుప్రీంకోర్టు దృష్టిలో ఉన్న ఈ కేసులో, వారి ఆదేశాలను అనుసరించి దిగువ కోర్టు క్షుణ్నంగా కేసును విచారిస్తుంటే, పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటకు వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరకు జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేయడం, అధికారముందనే అహంకారంతో మీరు చేస్తున్నది అరాచకం కాదా ఇది? అధికార దుర్వినియోగం కాదా? వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. . మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నాను. కళ్యాణ మండపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి.. తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్లమంది ప్రజలు చూశారు. మరి ఎవరిపై చర్యలు తీసుకోవాలి?. తప్పులు టీడీపీ వారు చేసి, వారిపై చర్య తీసుకోమని కోరితే.. పోలీసులు ఎదురు కేసులు పెట్టి అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. అందులోనూ 307, అంటే హత్యాయత్నం కేసులు పెట్టడం ఏంటి? అందులోనూ బాధితులపైన. రాష్ట్రంలో దిగజారిన వ్యవస్థలకు ఈ ఘటన నిదర్శనం కాదా? చంద్రబాబుగారూ! ప్రజలకు ఇచ్చిన సూపర్-6, సహా ఇచ్చిన 143 హామీలు నిలబెట్టుకోలేక, ఒక్కదాన్నీ కూడా అమలు చేయక, అంతకుముందున్న పథకాలను సైతం రద్దుచేసి, ప్రజలను సంక్షోభంలోకి నెట్టారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి మా పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు, తప్పుడు సాక్షులతో అక్రమ అరెస్టులకు(%×శ్రీశ్రీవస్త్రుశ్రీ ాాతీతీవర్ం%) దిగుతున్నారు. మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటూనే ఉన్నారు. తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం అని ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.

# షర్మిల దెబ్బకు కాంగ్రెస్ క్లీన్ బౌల్డ్

**విజయవాడ :** సహజంగా అధికారపార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. ప్రతిపక్షపార్టీలను ఎవరూ పట్టించుకోరు. అధికారంలో లేని వారిని విమర్శించి కూడా ప్రయోజనం లేదు. ఎందుకంటే వారు పవర్ లో లేరు కాబట్టి విమర్శలు చేసినా వారు చేసేది శూన్యమే. కానీ విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వం పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉండటం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ఇలా అయితే ఉన్ననాలుగు ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని సొంత పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు వంటి వారు నాటి అధికార పార్టీనే లక్ష్యంగా చేసుకుని పోరాడిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలే గుర్తు చేస్తున్నారు.. కానీ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయిన నాటి నుంచి తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. జగన్ పై ఎన్ని విమర్శలు చేసినా ఇప్పుడు ప్రయోజనం లేదు. ఎందుకంటే జగన్ అధికారంలో లేరు. ఆయనను విమర్శించినా జనం పెద్దగా పట్టించుకోరు. ఆయన చేతుల్లో ఏమీ లేదు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయి తన ఇంటికే పరిమితయ్యారు. అలాంటి జగన్ పై రోజూ విమర్శలు చేయడం వల్ల ఏం ప్రయోజనం చెల్లీ అంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఎన్నికల సమయంలో విమర్శలు చేసినా అర్థముంది. కానీ ఇప్పుడు జగన్ పై చేసే విమర్శలకు, ఆరోపణలకు విలువలేదన్న విషయం షర్మిలమ్మకు తెలియదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ అవకాశమొచ్చినప్పుడల్లా జగన్ ను వైఎస్ షర్మిల విమర్శించడాన్ని ప్రజలు కూడా పార్టీ పరంగా చూడటం లేదు. ఇది వ్యక్తిగత ద్వేషంతోనే విమర్శలు చేస్తున్నారన్నది బలంగా ముద్రపడిపోయింది. జగన్ గత




ఎన్నికలలో ఓటమి పాలయింది తన వల్లనే అనుకునే భ్రమలో షర్మిల ఉందని, దాని నుంచి బయటకు వస్తేనే కొంత పార్టీతో పాటు ఆమెకు కూడా ప్రయోజనం అని నెట్టింట ప్రశ్నిస్తున్నారు. చచ్చిన పామును ఇంకా ఎంతకొట్టినా ప్రయోజనం ఏముంటుందని వారు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కు ఏపీలో ఒక్క శాతం ఓటు కూడా పెరగలేదు. ఎందరు పీసీసీ చీఫ్ లుగా మారినా కాంగ్రెస్ ను జనం ఆదరించలేదు. ఒక్క సీటును కూడా కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో గెలుచుకోలేకపోయింది. పైగా వైఎస్ షర్మిల మిగిలిన పీసీసీ చీఫ్ లకు భిన్నంగా అధికార పార్టీ పట్ల మెతక వైఖరి తగదని సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోగా, ప్రతపక్ష పార్టీపై చిందులు తొక్కినందున కాంగ్రెస్ తో పాటు కూటమి పార్టీలకు కూడా నష్టమేనని, అది జగన్ కు లాభిస్తుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ షర్మిల మాత్రం తన తీరును మార్చుకోవడం లేదు. మీడియా సమావేశం పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అది జగన్ కు వ్యతిరేకంగానే ఉండటంతో పరోక్షంగా వైసీపీకి షర్మిల మేలు చేస్తున్నారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మెతక వైఖరిని ప్రదర్శించినంత మాత్రాన ఓట్లు పెరుగతాయా? చెప్పు చెల్లీ అని కాంగ్రెస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మరి షర్మిలమ్మ దీనికి సమాధానం ఏంచెబుతారో చూడాలి.

# చింతమనేని చిరాకులేల...

**ఏలూరు :** దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ లీడర్. ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటారు. ఆయన వివాదంలో లేకపోతేనే ఆశ్చర్యపోవాలి. అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని రూటే వేరు. తనపై అటెన్షన్ ఉండాలని చింతమనేని ఆకాంక్షిస్తారని భావించాలి. అందుకే తరచూ వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి



వచ్చారు నేతలకు దిశానిర్దేశం నాడు పార్టీని ఇబ్బందుల్లో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. అయినా తగ్గేదేలే అన్నట్లు ఆయన తీరు ఉంటుంది. చింతమనేని ప్రభాకర్ నిత్యం ప్రజల్లో ఉంటారు. అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కొంత మంచిపేరు తెచ్చుకుంటారు. కానీ ఆ మంచి పేరు వివాదాలతోనే తనకు తానే చెరిపేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని మాత్రమే నమ్ముకున్న చింతమనేని 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా హాట్ కామెంట్స్ చేసి ఒకవర్గానికి దూరమయ్యారన్న వ్యాఖ్యలు పార్టీలో ఇప్పటికీ వినిపిస్తున్నాయ. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న ప్పటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. అలాగే అధికార పార్టీకి తలవంచే నైజం కాదు. అదే చింతమనేని ప్రభాకర్ లో ప్లస్ పాయింట్ అని తెలుగు తమ్ముళ్లు అంటారు? తాజాగా మరో వివాదం... తాజాగా మరో వివాదం ఆయన తన నెత్తిమీదకు తెచ్చుకున్నారు. ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన చింతమనేని ప్రభాకర్ తనకారుకు అడ్డంగా నిలిపారని స్వయంగా తానే దిగి డ్రైవర్ ను దుర్భాషలాడిన వీడియో సామాజికమాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆ వాహనం మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిది కావడంతోనే అసలు సమస్య. దీంతో పార్టీ అధినేత చంద్రబాబును కలసి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభనేని వంశీ తర్వాత కొడాలి నాని కూడా జైలుకు వెళతారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మరికొందరు నేతలు జైలుకు వెళతారన్న చింతమనేని అబ్బయ్య చౌదరి సాఫ్ట్ వేర్ కాదని, హార్డ్ వేర్ అని అన్నారు. మొత్తం మీద మరోసారి చింతమనేని వివాదానికి కేరాఫ్ అడ్రస్ గా మారడంతో పార్టీ నేతలు కూడా కొంత ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చింతమనేనికి క్లాస్ పీకినట్లు తెలిసింది.

## ఆచితూచి వ్యవహరిస్తున్న కాపులు

**కాకినాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కల్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీ పెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కల్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే. కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు. ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నా రు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు. ఎనిమిది నెలలు దాటుతున్నా... అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యునిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యునిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

## మహాకుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు

-మొదటిపేజీ తరువాయి

పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి వెళ్లారు.

**ఢిల్లీలో భూకంపానికి ముందు భారీ శబ్దం.. కారణమదేనా..**

కాగా.. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. కోట్లలో భక్తులు త్రివేణీ సంగమంలో స్నాణాలు ఆచరిస్తున్నారు. జనవరి 13%శ్రీ% మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి గత శుక్రవారం వరకు త్రివేణి సంగమంలో స్నానమాచరించిన భక్తుల వివరాలను యూపీ ప్రభుత్వం ప్రకటించింది. రికార్డు స్థాయిలో ఏకంగా 50 కోట్ల మంది భక్తులు స్నానమాచరించారని ఇది చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్రగా యూపీ సర్కార్ పేర్కొంది.

## దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలే కాదు... ప్రధాన ఆదాయ వనరులు

-మొదటిపేజీ తరువాయి

చేపడుతున్నామని వివరించారు.

దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలే కాదు... ప్రధాన ఆదాయ వనరులు కూడా అని అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కాలంలో అందరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎందరో భక్తులు రూ.కోట్లలో విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. విరాళాలను విద్య, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు.

ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, దేవాలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తిరుమలలో 75 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో ఆలయాలది ప్రధాన పాత్ర అని తెలిపారు.

నాడు ఎన్టీఆర్ ఏపీ దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇవాళ నిత్యం లక్షల మంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని వివరించారు. దేశ విదేశాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు పెరుగుతున్నాయని, ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. ఏపీలో దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సును ప్రారంభించారు. ఈ దేవాలయాల మహాకుంభ్ సమావేశం మూడు రోజుల పాటు జరగనుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు హాజరయ్యారు. ఆ భారీ ఆధ్యాత్మిక సదస్సులో ప్రపంచంలోని 58 దేశాల నుంచి వచ్చిన 1,581 ఆలయాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో 15 వర్క్ షాప్ లు నిర్వహించనున్నారు. 60 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒకరోజు కేరళ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు. ఈ నెల 19న ఏపీ మంత్రి నారా లోకేశ్ హాజరు కానున్నారు. కాగా, ఇవాళ సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా... ముంబయిలో టీటీడీకి స్థలం కేటాయించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ముంబయిలో అమ్మవారి ఆలయం నిర్మాణం, బాంద్రాలో టీటీడీ సమాచార కేంద్రం కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఫడ్నవీస్ కు వినతి పత్రం అందించారు.

## మార్చిలో జనసేన వర్సెస్ వైసీపీ

**విజయవాడ :** మార్చి సమీపిస్తోంది.. మరో 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. అదే సమయంలో జనసేన ప్లీనరీ సైతం జరగనుంది. దీంతో అంతటా పొలిటికల్ హీట్ ఉంటుంది ఈ నెలలో. ఇప్పుడిప్పుడే వేసవి ప్రారంభమైంది. రాజకీయ వేడి కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రెండు పార్టీలకు సంబంధించి కీలక కార్యక్రమాలు మార్చిలోనే ఉండడం విశేషం. దీంతో పోటా పూర్తిగా ప్రకటనలు ఉండనున్నాయి. అదే సమయంలో రాజకీయ విమర్శలు, వ్యూహాలు సైతం కొనసాగనున్నాయి. దీంతో మార్చిలో పొలిటికల్ హైట్ అండ్ సన్ వాతావరణం క్రియేట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అధికార, విపక్షాలకు సంబంధించి ఒకే రోజు కార్యక్రమాల నిర్వహణ ఉండడంతో తప్పకుండా రాజకీయ అంశాలు, సంచలనాలు ఉండనున్నాయి. జనసేన ప్లీనరీని మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. పిఠాపురంలో ప్లీనరీ నిర్వహిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. లక్షలాదిమంది తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జనసేనకు ఈ ఎన్నికల్లో మంచి విజయం దక్కింది. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది జనసేన. అందుకే ఈ ప్లీనరీ జనసేనకు ప్రత్యేకం. ఇదే వేదికగా జనసేన సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అటు రాజకీయంగా కొన్ని రకాల నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే ఇదివరకు ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది వైయస్సార్ కాంగ్రెస్పార్టీ. 2012 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. పుష్కర కాలం దాటి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది ఆ పార్టీ. అయితే తొలి ఆరేళ్లు బలమైన ప్రతిపక్షంగా ఉంది వైయస్సార్ కాంగ్రెస్. గత ఐదు సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ పరిస్థితి మారింది. ఇప్పటివరకు ఒక లెక్క.. మొన్నటి ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టు ఉంది ఆ పార్టీ పరిస్థితి. చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఇది. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి దూకుడుగా అడుగులు వేస్తున్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఉగాది నుంచి ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో పార్టీకి చెందిన కీలక నేతలు రాజీనామాలు ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లతో పాటు తటస్థ నేతలు వైసిపి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకోవైపు కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన సైతం.. ప్లీనరీ వేదికగా సంచలన ప్రకటనలు చేసే పరిస్థితి ఉంది. దీంతో సర్వత్రా దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మార్చిలో పొలిటికల్ హీట్ కొనసాగే పరిస్థితి ఉంది. చూడాలి మరి ఎలాంటి పరిణామాలు జరగబోతాయో!

## టెక్నాలజీ సాయంతో గంజాయి పట్టివేత

**నెల్లూరు :** నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా. ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది.

## సంపాదకీయం

# అదానీపై అమెరికా దర్యాప్తు లేనట్టే!

అదానీ గ్రూపు కంపెనీ గ్రీన్ ఎనర్జీలో అక్రమంగా 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని గత ఏడాది నవంబరులో వచ్చిన ఆరోపణలు తీవ్ర సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం ఆంధ్రా, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల అధికారులకు అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ. 2100 కోట్లు లంచాలుగా ఇచ్చిందని ఈ అక్రమాలను గత ఏడాది నవంబరులో జో బైడెన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు అమెరికా న్యాయశాఖ గుర్తించింది. న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఈమేరకు అభియోగాలు మోపడంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, మరో ఏడుగురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ వ్యవహారంలో అమెరికాలోని ఫారెన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘన జరిగినట్టు అమెరికా ఏజెన్సీలు ప్రకటించాయి. ఈ ఆరోపణలు రుజువైతే అదానీ గ్రూపులోని సంబంధిత నిందితులు శిక్షను అనుభవించాల్సి ఉంటుం ది. కానీ డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక ఏ చట్టం కింద అదానీని ప్రాసిక్యూట్ చేయాల్సి ఉందో ఆ చట్టం అమలునే డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. దీని వెనుక ట్రంప్‌తో మోడీకి ఉన్న మైత్రి కారణం కావచ్చని ఆరోపణలు కూడా వస్తున్నాయి. సరిగ్గా ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు బయలుదేరే ముందే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. ట్రంప్‌తో భేటీ సందర్భంగా అదానీ వ్యవహారం ప్రస్తావనకు వచ్చిందా? అన్న ప్రశ్నకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి వ్యక్తిగత స్థాయి అంశాలు చర్చించబోరని కూడా సమాధానం ఇచ్చారు. 'భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం, వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకొంటాం. ప్రతి భారతీయుడిని మా వాడిగానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు' అని అదానీ వ్యవహారంపై ఎటూ తేల్చకుండా తెలివిగా దాట వేశారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ప్రధాని తన స్నేహితుడిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. మిత్రుడి జేబు నింపడం మోడీకి జాతి నిర్మాణం అవుతుంది. అప్పుడు లంచాలు ఇవ్వడం, జాతి సంపదను దోచుకోవడం, వ్యక్తిగత అంశాలుగా మారిపోతాయి' అని రాహుల్ ఎద్దేవా చేయడం ఈ సందర్భంగా గమనార్హం. మరోవైపు అదానీ స్కామ్ జో బైడెన్ అధికారంలో ఉన్నప్పుడు బయటపడింది కాబట్టి, జో బైడెన్ పాలనంటే ఎప్పుడూ అగ్గిమీద గుగ్గిలం అయ్యే ట్రంప్ ఈ వ్యవహారాన్ని పక్కనపెట్టే అవకాశం ఉంది. మరోవైపు అదానీపై జో బైడెన్ కార్యవర్గ వైఖరిని తప్పుపడుతూ ఆరుగురు చట్టసభ్యులు అటార్నీ జనరల్ పామ్‌బోండీకి లేఖలు రాయడం చర్చనీయాంశంగా మారింది. ఇవన్నీ గమనిస్తుంటే అదానీ గ్రూపు ఒక విధంగా దోషత్వం నుంచి పునీతులైనట్టు కనిపిస్తోంది. ఇక చట్టాల సంగతి ఎలా ఉన్నా పాలకుడు మనవాడైతే ఆ చట్టాలు చట్టుబండలుగా మారతాయనడానికి అదానీ వ్యవహారం ఒక ఉదాహరణ. దీనికి సాక్షంగా అమెరికాలో విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం (ఎఫ్‌సిపిఎ 1977) అమలును నిలిపివేయడం చెప్పుకోదగిన అంశం. ఇక భారత ప్రభుత్వం కూడా అదానీపై వల్లమాలిన అవ్యాజ ప్రేమను ఒలకబోస్తోంది. అదానీకి చెందిన సౌరవిద్యుత్ ప్రాజెక్టుకోసం సరిహద్దు భద్రతా నిబంధనలనే మార్చి వేసింది. భారతపాకిస్థాన్ సరిహద్దుకు కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న గుజరాత్‌లోని ఖావ్‌డాలో అదానీ సౌరవిద్యుత్ ఉత్పత్తి ప్లాంటునే 2020 లో ప్రధాని మోడీ ఆవిష్కరించడం మరో విశేషం. రక్షణ శాఖ నిబంధనల ప్రకారం దేశసరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో భారీ ప్రాజెక్టులు, నిర్మాణాలు, రోడ్లు నిర్మించరాదు. కానీ అదానీ ప్రాజెక్టు విషయంలో ఈ నిబంధనలన్నీ అటకెక్కిపోయాయి. అదానీపై గతంలో కూడా స్టాక్ మార్కెట్‌ను మోసం చేసి, విదేశాల్లో నెలకొల్పిన డొల్లకంపెనీల ద్వారా తన డబ్బుతో తన షేర్లే కొని వాటి విలువను కృత్రిమంగా పెంచారని, ఆ విధంగా కుబేరుడయ్యారని అదానీ వ్యవహారంపై హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. ఈ నివేదిక వెలువడిన వెంటనే అదానీ గ్రూపు షేర్ల విలువ రూ. 19.2 లక్షల కోట్ల నుంచి రూ. 6.8 లక్షల కోట్లకు పడిపోయింది. ఆమేరకు మదుపర్లు భారీగా నష్టపోయినా మార్కెట్ పర్యవేక్షక సంస్థ సెబి అదానీ గ్రూపు ఎలాంటి తప్పు చేయలేదని కితాబిచ్చింది. దీంతో సెబి నిర్ధారణను సుప్రీం కోర్టు ధ్రువపర్చడంతో అదానీ నిర్దోషిగా బయటపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీతో అదానీకి చాలా సన్నిహితం కొనసాగుతుండడం అదానీ వ్యవహారాలకు శ్రీరామరక్ష అన్న ఆరోపణలు బలంగా ఉంటున్నాయి. నరేంద్ర మోడీ మొట్టమొదటిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత అదానీ విమానంలోనే తిరిగి గుజరాత్ వెళ్లారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు మోడీ స్వయంగా సిఫారసు చేసి శ్రీలంక, బంగ్లాదేశ్‌ల్లో అదానీకి మేలు కలిగించే ప్రయోజనాలు కల్పించారని కూడా కథనాలు వెలువడ్డాయి. అదానీ బొగ్గు స్కామ్‌ను కొన్ని నెలల క్రితం ప్రముఖ బిజినెస్ డైలీ ఫైనాన్షియల్ టైమ్స్ సంచలన వార్తా కథనం బయటపెట్టింది. ఇండోనేషియా నుంచి తక్కువ క్యాలరీలు కలిగిన నాసిరకం బొగ్గును కొనుగోలు చేసి ఎక్కువ క్యాలరీలు కలిగిన బొగ్గుగా నమ్మించి తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాన్‌జెడ్‌కో)కి అమ్మచూపడం ఈ బొగ్గుస్కామ్ అసలు బండారం. దీనిలో అదానీ సంస్థ మధ్యవర్తులకు 300 కోట్ల డాలర్లు ముట్టచెప్పినట్టు ఫైనాన్సియల్ టైమ్స్ ధ్రువీకరించింది. ఇలా ఎన్ని బయటపడినా అదానీకి ఏ దోషాలు అంటకపోవడం, కడిగిన ముత్యంలా బయటపడడం కేంద్రంలోని పెద్దల అండదండలే కారణం అన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.

# దళిత బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు. మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు.1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక




పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు నైజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితులైన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు.1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో అర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

# మతఛాందసానికి బలైన సహజ మేధావి

అభూత కల్పనలకు అలవాటుపడ్డ జనం వాస్తవాల్ని వాస్తవాలుగా స్వీకరించరు. సహజత్వాన్ని సహజత్వంగా అంగీకరించరు. అందులో కూడా వారికేవో అనుమానాలు, భయాలు తలెత్తుతూ ఉంటాయి. మంత్రాలేస్తారనో, చేతబడి చేస్తారనో కొందరిని కొట్టి చంపడం అప్పుడప్పుడు చూస్తుంటాం. మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసి కూడా మంత్ర కళలున్నాయంటే జనం భయపడుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ఇది ఇప్పటి పరిస్థితే కాదు, వందల యేళ్ల నుండి ఈ ధోరణి సమాజంలో ఉంది. ఉదాహరణకు ఖగోళ సిద్ధాంత కర్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన గియార్డనో బ్రూనో (1548 1600) విషయం చూద్దాం. ఆయన బుద్ధికుశ లతని, మేధాశక్తిని మతఛాందసవాదులు భరించలేకపో యారు. ఆయనలో సైతాను ప్రవేశించిందని రక్తం చిమ్మకుండా సజీవంగా నిప్పంటించి కాల్చారు. బ్రూనో తండ్రి జియోవన్ని బ్రూనో ఒక సైనికుడు. ఆయన తన కొడుకును విద్యా భ్యాసంకోసం నాప్లస్‌కు పంపాడు. అక్కడ ఆగస్టియన్ మొనస్ట్రీ (సన్యాసుల ఆశ్రమం)లో ఉంటూ బ్రూనో ప్రైవేటుగా విద్యనభ్యసించేవాడు. అక్కడికి దగ్గరలో ఉన్న స్టేడియంలో అప్పుడప్పుడు సాగే ఉపన్యాస కార్యక్రమాలకు వెళు తుండేవాడు. మొనస్ట్రీలో ఈయనకు గియార్డనో క్రిస్‌పో అనే ట్యూటర్ మెటాఫిజిక్స్ బోధిస్తుండేవాడు. ఆ ట్యూటర్ ప్రభావంలో బ్రూనో ఎంతగా పడిపోయాడంటే, తన పేరులోని 'ఫిలిప్పో'ను వదిలేసి 'గియార్డనో' పేరు తగిలించుకున్నాడు. అక్కడ పదిహేడో యేట మొనస్ట్రీలో డొమినికన్ ఆర్డర్‌లో ప్రవేశించాడు. అంటే ప్రభు విశ్వాసకుల్లో ఒకడిగా గుర్తింపు వచ్చిందన్నమాట! శిక్షణ పూర్తి చేసుకుని 1572 నాటికి అంటే తన ఇరవై నాలుగవ యేట మత బోధకుడి (ప్రీస్ట్)గా అయ్యాడు. అప్పటికే అతని అమోఘమైన జ్ఞాపకశక్తి, గణితం మీద పట్టు అందరూ గుర్తించసాగారు. ఓసారి రోమ్ నగరానికి వెళ్లి ఏదో పోస్ పయస్, అలాగే కార్డినల్ రిబిబాల ముందు తన ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శించి వచ్చాడు. "ఆన్ ద ఆర్క్ ఆఫ్ నోహ" అనే తన సూత్రీకరణల్ని మత పెద్దలు అంగీకరించారని చెప్పుకున్నాడు. 1576 1592 మధ్య కాలంలో పుస్తకాలు రాస్తూ, కొంత కాలం ఉపన్యాసకుడిగా పని చేస్తూ, దేశ విదేశాల్లో విస్తృతంగా పర్యటించాడు. బ్రూనో ఖగోళ సిద్ధాంత కర్త మాత్రమే కాక, కవి, తత్వవేత్త కూడా కాబట్టి అనేకానేక, విభిన్నమైన రచనలు చేశాడు. వెన్నిస్‌లో ఉన్నప్పుడు 'కాలపు చిహ్నాలు' ప్రచురించాడు. యూనివర్శిటీ ఆఫ్ జెనీవాలో కొంత కాలం, ఫ్రాన్స్‌లోని పారిస్‌లో కొంత కాలం గడిపాడు. ఫ్రాన్స్ లయాన్‌లో ఉన్నప్పుడు డాక్టరేట్ తీసుకున్నాడు. ఆయన ఉపన్యాసాలకు ఆకర్షితులైన విద్యార్థులు ఆయనే తమకు అధ్యాపకుడిగా కావాలన్నారు. పారిస్‌లో ఓ ముప్ఫయి ఉపన్యాసాలిచ్చాడు. వాటి వల్ల గొప్ప కీర్తి గడించాడు. ఆయన ఉపన్యాసాలన్నీ క్రైస్తవానికి వ్యతిరేకంగా ఉండడం వల్ల, ఆయన వృత్తి రీత్యా మత బోధకుడన్న విషయం మరుగునపడింది. బ్రూనో పేరు ప్రఖ్యాతుల గూర్చి తెలుసుకున్న రాజు మూడవ హెన్రీ ఒకసారి బ్రూనోను పిలిపించుకుని "నీ తెలివితేటలు సహజమైనవా లేక ఏవైనా మంత్రకళల వల్ల అబ్బినవా?" అని ప్రశ్నించాడు. అందుకు బ్రూనో "తనకు మంత్ర కళలేవీ తెలియవని, తనది సహజమైన మేధస్సేనని" విన్నవించుకున్నాడు. అంతేకాదు, "ఆలోచన ఛాయలు" (1582) పేరుతో పుస్తకం రాసి ఆయనకు అంకితమిచ్చాడు. రాజు మూడవ హెన్రీ సంతోషించి వెంటనే ఉపన్యాసకుడిగా నియమించి, మంచి జీతం ఏర్పాటు చేశాడు. వైజ్ఞానికుడు, తత్వవేత్త, కవి అయిన బ్రూనో ఉపన్యాసకుడిగానే కాదు, రచయితగా కూడా ప్రసిద్ధుడయ్యాడు. ఆ కాలంలోనే 'జ్ఞాపక కళ' (1582), 'వృత్త గీతం' (1582) వంటి సాహిత్య గ్రంథాలు ప్రకటించాడు. ముఖ్యంగా అవి అనుభవాలకు, జ్ఞాపకాలకు సంబంధించినవి. అదే సంవత్సరం ప్రకటించిన 'దివిటీ ధారుడు' హాస్యరస ప్రధానమైన తాత్విక గ్రంథం. ఆ మరుసటి సంవత్సరం రాజు మూడవ హెన్రీ సిఫారసుతో బ్రూనో ఇంగ్లాండు చేరాడు. అక్కడ కవులు ఫిలిఫ్ సిడ్నీ, జాన్. డి వంటి వారి స్నేహం లభించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఉపన్యసించే అవకాశమూ లభించింది. అక్కడ ఒక సంవత్సర కాలంలోనే నాలుగు పుస్తకాలు ప్రచురించ గలిగాడు. అంటే ఆయన మేధో సంపద, రచనా కౌశలంఎంత గొప్పదో బేరీజు వేసుకోవచ్చు. "ఇటాలిన్ డైలాగ్స్" "కారణం: సూత్రీకరణల ఐక్యత" "అనంత విశ్వం: ప్రపంచాలు" వంటివన్నీ వెంట వెంట ప్రచురించాడు. అయితే "ద ఏష్ వెన్స్ డే సప్పర్ మాత్రం చాలా వివాదాస్పదమైంది. విషయం కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం వల్ల కొందరు మిత్రులే నొచ్చుకుని ఆయనకు దూరమయ్యారు. క్యాథలిక్ కుట్రదారుల కుట్రల్ని క్వీన్ ఎలిజబెత్ సెక్రటరీకి 'హెన్రీ షాగెట్' అనే మారుపేరుతో చేరవేస్తుండేవాడు. అక్టోబర్ 1585 లో లండన్‌లోని ఫ్రెంచ్ రాయబారి కార్యాలయంపై కొందరు దాడి చేశారు. అందులోనే ఉన్న బ్రూనో, ఇక అక్కడ ఉండడం క్షేమకరం కాదని, ఉద్రిక్తమైన రాజకీయ పరిణామాల వల్ల పారిస్‌కు వెళ్లిపోయాడు. తర్వాత జర్మనీకి చేరుకున్నాడు. జర్మనీలో అనుకున్నంతగా మంచి బోధనావకాశాలు రాలేదు గాని, విట్టెన్‌బర్గ్‌లో చిన్న అవకాశం లభించింది. అక్కడ రెండేళ్లు అరిస్టాటిల్ కృషి గురించి బోధించాడు. ప్రాగ్‌లోనూ, ఫ్రాంక్ ఫర్ట్‌లోనూ గడిపాడు. ఆ కాలంలో లాటిన్ పుస్తకాలు వెలువరించాడు. అయితే బ్రూనో నేరుగా లాటిన్‌లో రాయలేదు. ఆయన చెపుతుండగా బిసిలర్ అనే అతను లాటిన్‌లోకి అనువదిస్తూ రాసేవాడు. అలా బ్రూనో ఏ దేశంలోనూ ఉండిపోతే బావుండేది. తిరిగి మళ్లీ ఇటలీకి వెళ్లడం పెద్ద పొరపాటు అయిపోయింది. మతం మత్తులో జోగుతున్న అక్కడ వారికి బ్రూనో అభిప్రాయాలు నచ్చేవి కావు. పాడువాలో కొన్ని నెలల బోధన తర్వాత, వెన్నిస్‌లో హౌస్ ట్యూటర్‌గా చేరాడు. అక్కడ దాని నిర్వాహకుడు బ్రూనో దైవ వ్యతిరేకి అని గ్రహించి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దైవదూషణ కారణం కింది వారు 22 మే 1592న బ్రూనోను అరెస్టు చేసి, రోమ్‌కు పంపారు. అప్పటి నుండి రోమ్‌లో మత న్యాయస్థాన అధికారుల ఆగడాలు ప్రారంభమయ్యాయి. సహజమైన మేధాశక్తి మంత్ర కళల వల్ల వచ్చిందని అనుమానపడడం.. ఆయన చెప్పే వైజ్ఞానిక అంశాల గూర్చి ఆలోచించకుండా, ఆయనలో సైతాను ప్రవేశించిందని ఆ సైతానే క్రైస్తవ మతానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ వుందని.. భావించడం ఎంతో విచారించవల్సిన విషయం! ఆ విధంగా ఆయనను సజీవంగా దహనం చేయడం మత కిరాతకుల దారుణ చర్య! వైజ్ఞానిక మేధస్సు ముందు మతం తలదించుకోవాల్సిన పరిస్థితి. వందల యేళ్లు గడిచినా ఇప్పటికీ మతాలు అదే మూర?త్వంతో వ్యవహరిస్తున్నాయి. పునరుద్ధరణ ప్రసక్తే లేదు. బ్రూనో వ్యక్తిత్వ ప్రభావం, ఆయన వైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం కవులు, రచయితలు, కళాకారులపై విపరీతంగా పడింది. ఆయన సమకాలికులు, ఆయన తర్వాతి తరం వారూ ఆయన త్యాగాన్ని, గొప్పదనాన్ని అక్షరబద్ధం చేస్తూ వచ్చారు. బ్రూనో సజీవ దహనాన్ని నిరసిస్తూ 'స్విన్ బర్న్, క్రిస్‌లా మిలోజ్, మాక్ హ్యూగ్ మొదలైన కవులంతా గాఢమైన కవిత్వం రాసి ప్రపంచ పాఠకులకు అందించారు. జేమ్స్ జాయ్, బెర్టెల్ బ్రెష్టబీ ఎస్.జె. పారిస్‌బీ మెర్రిస్ వెస్ట్ మొదలైన వారి రచనల్లో బ్రూనో స్ఫూర్తి కనిపిస్తుంది. "కాస్ మోస్, ఎ స్పేస్ టైం ఒడిస్సీ" (2014) అనే టెలివిజన్ సీరియల్‌లో బ్రూనో పాత్ర చిత్రితమై ఉంది. అలాగే సినిమాలు కూడా వచ్చాయి. బ్రూనో ప్రతిపాదించిన ఖగోళ సిద్ధాంతాలు వృథా కాలేదు.

# జాతీయ కవితా పోటీల్లో ఉత్తమ విజేత డా.బాలచందర్.

**పెనుగొండ ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గూగుల్ మీట్ ద్వారా జరిగిన అంతర్జాల జాతీయ కవి సమ్మేళనంలో పెనుగొండకు చెందిన ప్రముఖ కవి రచయిత గాయకుడు ఆస్కా చైర్మన్ డా.బాలచందర్ పాల్గొని గేయ కవితను ఆలపించి ఉత్తమ విజేతగా నిలిచారు సంస్థ ఇచ్చిన ప్రేమ పారెడి హృదయమందున అనే అంశానికి ప్రేమయేరా సత్యము అను శీర్షికతో గేయం ఇలా సాగింది..ప్రేమ పారెడి హృదయమందున రాగ సుధలు కురియును అనురాగ ముండెడు మనసునందున జీవితములే మురియును
మమతలెన్నో అల్లుకున్న బంధాలు నిత్యము తరియును
కూర్మి వనమున తరువులందు శాంతి పూవులు విరియును
మత్సరమునకు తావులేదు ప్రేమయున్న మనసులో
కీడు ఎన్నడు తలుపబోదు పూని మేలు చేయును
డాంబికముగా ప్రవర్తించదు దర్పముగ మాట్లాడదు
పగరు ఎల్లరు ఉరికి వచ్చిన మురికి పనులను చేయదు
కుత్సితములను చేరనీయదు కుటిల నీతిని కోరదు
కఠిన మనసులు కరుగజేయును కరుణతోడను బ్రోచును
ప్రేమయేరా సత్యము ప్రేమయేరా నిత్యము
ప్రేమయేరా ముత్యము ప్రేమ పొంద అగత్యము...అంటూ ప్రేమ వైశిష్ట్యాన్ని అత్యంత వైభవంగా వర్ణిస్తూ గానం చేశారు



సంస్థ అధ్యక్షులు డా.పక్కి రవి శేఖర సత్యనారాయణమూర్తి ప్రేమ ఔన్నత్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించారని గేయంతో అభిషేకించారని ప్రశంసించారు ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు ముఖ్య సలహాదారు రూపకర్త కిలపర్తి దాలినాయుడు డా.బాలచందర్ ను ఉత్తమ విజేతగా ప్రకటించి ప్రశంసాపత్రం అందించారు సహచర కవులు ఆచార్య అయ్యల సోమయాజుల ప్రసాద్ పట్నాయకుని రామకృష్ణారావు పద్మావతి పొడిచేటి, అవధానం అమృతవల్లి,నల్లాన్ చక్రవర్తుల రోజాదేవి , బేతా శారదాదేవి తదితరులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు..

# విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం

- విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న కూటమి సర్కార్
- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో ఆందోళనలో విద్యార్థులు , తల్లిదండ్రులు
- రూ.3900 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలి
- భృతి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు
- నోటిఫికేషన్ల కోసం యువత ఎదురుచూపులు
- లక్షల్లో అప్పులు చేసి కోచింగ్ సెంటర్లలో పడిగాపులు
- ప్రభుత్వానికి నిరుద్యోగుల గోడు వినపడటం లేదా
- వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు



శ్రీకాకుళం

కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనతో విద్యార్థుల భవిష్యత్ ను అంధకారంలోకి నెడుతున్నారని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. విద్యార్థుల జీవితంతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సోమవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మోస పూరిత హామీలతో అందలం ఎక్కిన కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్,వసతి దీవెన పథకాల కింద ఇవ్వవలసిన బకాయిలను చెల్లించక విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. డిగ్రీ ,బి.టెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాలేజ్ ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.దీంతో సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలలో చేరేందుకు , ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. అకడమిక్ ఇయర్ పూర్తి కావస్తున్నా విద్యార్థులకు చెల్లించవలసిన బకాయిల గురించి కూటమి సర్కార్ నిమ్మకున్నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. బకాయిలో ఉన్న రూ. 3900 కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**నిరుద్యోగ భృతి జాడేది :**

సంపద సృష్టించి యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీని గాలికొదిలేశారన్నారు. ఎన్నికల సమయంలో ప్రతీ నిరుద్యోగికి ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ. 3000 ఇస్తామని చెప్పి యువతకు పూర్తిగా దగా చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే లేకపోవడంతో యువత నిరాశకు గురయ్యారన్నారు. ఎన్నికల ముందు తోచిన హామీలను ఇచ్చి అధికారం చేపట్టాక వాటిని విస్మరించడం చంద్రబాబుకు కొత్తేమీ కాదన్నారు.

**ఉద్యోగ , ఉపాధి అవకాశాల కోసం యువత ఎదురుచూపులు :**

రాష్ట్రంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం యువత వెయ్యికళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. చిన్న ఉద్యోగం వచ్చిన చాలు తమ చదువుల కోసం ,నైపుణ్య శిక్షణల కోసం లక్షల రూపాయల్లో చేసిన అప్పులు తీర్చి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలనే యువకుల ఆశలపై ప్రభుత్వం నీళ్ళు జల్లుతుందన్నారు. ఉద్యోగం ఇవ్వడం ఆలస్యమైనా కనీసం నిరుద్యోగ భృతి లభించిన కాస్త ఉపశమనం లభిస్తుందని యువకుల ఎదురు చూపులకు మోక్షం లభించేలా లేదన్నారు.

**వైఎస్ జగన్ హయంలో మెండుగా ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు :**

వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. ప్రతీ ఒక్క జిల్లాలో వార్డు ,గ్రామ సచివాలయాలని ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించిందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి వేలాదిమంది కి వాలంటీర్ ఉద్యోగాలను అందజేశారు. సమయానికే ఫీజు రీయింబర్స్మెంట్,వసతి దీవెన అందజేసి విద్యార్థుల బంగారు భవిష్యత్ కు పునాదులు వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు

## ఉద్యోగం లేదు నిరుద్యోగ భృతి లేదు : బొద్దూరు సాయికుమార్



బీటెక్ పూర్తి చేసి రెండు సంవత్సరాల అవుతుంది. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాను.ఇంత వరకు ఉద్యోగం రాలేదని,కనీసం దరఖాస్తుల రుసుము కూడా చెల్లించుకోలేకపోతున్నాను. నోటిఫికేషన్లు లేకపోవడంతో ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి కల్పించాలి.పరీక్ష రుసుములు చెల్లించేందుకు అయినా భృతి ఉపయోగపడుతుంది

## ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక . .అందని సర్టిఫికెట్లు : బొద్దూరు భువనేశ్వరి ( విద్యార్థిని )



గత వైసిపి ప్రభుత్వం ఏ ఏడాదికి ఆ ఏడాది ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించేది. కానీ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం తో ఫీజులు కట్టే స్తోమత కుటుంబానికి లేదు. దీనితో కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం తో ఏమి దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నాము. వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు

# ఘనంగా నేడు అయ్యప్ప స్వామి సహిత పంచముఖ ఆంజనేయస్వామి దశమ వార్షికోత్సవం

**పొందూరు ,ఫిబ్రవరి 17 :** పొందూరు మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ అయ్యప్ప స్వామి సహిత పంచముఖ ఆంజనేయస్వామి దశమ వార్షికోత్సవం కార్యక్రమాన్ని నేడు మంగళవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని శ్రీ ధర్మ శాస్త్ర సేవా కమిటీ సభ్యులు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరి శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ , పుణ్యాహవాచనం ,పరిషత్ ,కృశ్చత్రయం,రక్షా సూత్రదారణ ,వాస్తు , యోగిని , క్షేత్ర పాలక ,నవగ్రహ , మండపారాధన , అగ్ని ప్రతిష్ఠాపన , వేద స్వస్తి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వార్షికోత్సవం లో భాగంగా సాయంత్రం 5 గంటలకు అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహ తిరువీధి ఉత్సవాన్ని బాణా శంచా ,కోలాటాల నడుమ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకోవాలన్నారు. వీటితో పాటు బుధవారం నాడు వేకువజామున అయ్యప్పస్వామి వారికి పంచామృతాలతో ,సుగంధ ద్రవ్యాలు ,విభూతి , చందనం , పల్ల రసాలతో అభిషేకం , సహస్ర కళాశాభిషేకం నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## పాత్రికేయుడు అదృశ్యం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** గుంతకల్లు మండల పరిధిలోని సంఘాల గ్రామ సమీపంలో సోమవారం ఉదయం యూట్యూబ్ ఛానల్ పాత్రికేయుడు తిరుమలరెడ్డి అదృశ్యం కావడం సంచలన రేపింది. వివరాల్లోకి వెళితే తిరుమల రెడ్డి అనే వ్యక్తి కర్నూలు జిల్లా మద్దికేర గ్రామ నివాసి గత ఆరు సంవత్సరాల క్రితం కూతురు చదువు కోసం గుంతకల్లు లోని తిలక్ నగర్ లో నివాసం ఉంటున్నారు. ఇతనీ కి బుగ్గ సంఘాల గ్రామం సమీపంలో 15 ఎకరాల భూమి ఉంది దానిలో ఐదు ఎకరాలు తోట కూడా ఉంది. ఆయన ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు తోటలో పని చూసుకుంటూ మిగిలిన సమయంలో ఫైనాన్స్ వ్యాపారం, జర్నలిజం పని కూడా చూసుకునేవారు. ఏమి జరిగిందో తెలియదు కానీ సోమవారం జరిగిన సంఘటన అందరినీ నిర్ఘంతపరిచింది. అతడి భార్యను పోలీసులు విచారించినప్పుడు వార్తలు రాయడం వల్ల ఇటువంటి సంఘటన జరిగింది. అక్కడ జరిగిన యదార్థ సంఘటన అతడి ద్విచక్ర వాహనంపై పెద్ద పెద్ద రాళ్లు పడేశారు. హంద్రీనీవా కాలువ లో తోసి వేసినట్టుగా జాడులు కనిపించాయి. తిరుమల రెడ్డి మృతదేహం ఎక్కడ లభించేయలేదు.ఈ నేపథ్యంలో రూరల్ సీఐ గజ ఈతగాలను పిలిపించి పరిశోధన చేయించారు. అయినా ప్రయోజనం లేకపోయింది. అనంతరం ఆయన డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం లను పిలిపించారు. అయినా ఫలితం కనిపించకపోవడంతో పోలీసులు చుట్టుముట్టు పరిసరాలను పోలీసులు ముంబరంగా పరిశీలించారు. అతని శవం ఎక్కడ లభ్యం కాకపోగా పోలీసులకు ఎటువంటి ఆధారాలు కూడా లభించలేకపోయింది. ఈమృతదేహం లభ్యమైతే తప్ప అతడు మరణించాడా లేక కిడ్నాప్ చేశారా అన్న విషయాలలో వారి బంధువులను పలు రకాలుగా విచారించారు. ఫలితం లభించలేదు. అదృశ్యమైన వ్యక్తి గురించి కారణాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు రూరల్ ఎస్ఐ వెంకటస్వామి కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం సన్నిధిలో గుంతకల్ కోర్టు జడ్జి జీ. మంజుల





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: కసాపురం** శ్రీశ్రీశ్రీ లక్ష్మినారాయణ స్వామి రాతి దేవస్థానంలో గుంటకల్ కోర్టు జడ్జి జి.మంజులా మేడం కుటుంబ సమేతంగా రావడం జరిగినది అనంతరం ఆలయ అర్చకులు ధర్మకర్త తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు స్వాగతం పలుకుతూ ప్రాంగణంలోని ఉప ఆలయాలను దర్శించి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి పట్టు వస్త్రాలతో తీర్థప్రసాదాలతో శాలువాతో సన్మానించడం జరిగినది అనంతరం జడ్జి మంజుల మేడం మాట్లాడుతూ దేవస్థానంలో ఉపాలయాల్లో ఒక్కొక్క విగ్రహము మహా అద్భుతంగా ఉందని బంగారు బల్లి వెండిబల్లి 27నక్షత్రాల సూర్యచంద్రుల ఆకారంలో ఉండడం చాలా విశేషంగా ఉందని ఆవు దూడ చాలా బాగుందని ఇంతటి రాతి దేవస్థానం నిర్మించిన పరశురాం శకుంతలమ్మ దంపతులకు అభినందనలు రాతి ఆలయం చాలా ప్రశాంతంగా ఉందని తెలిపారు తలారి పరుశురాముడు మాట్లాడుతూ చాలా సంతోషం జడ్జి మేడం కుటుంబ సమేతంగా రావడం చాలా సంతోషం ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో నందకిషోర రాకేష్ చెన్నకేశవ స్వామి కానిస్టేబుల్ వెంకటేష్ మురళి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## శ్రేయ కూచిపూడి నృత్య ప్రదర్శన మరో అవార్డు..




**పాతపట్నం ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయ మిశ్రా ప్రదర్శించిన కూచిపూడి నృత్యానికి మరో అవార్డు సొంతం చేసుకుంది. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో ఆదివారం రాత్రి జరిగిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో భాగంగా శ్రేయ కూచిపూడినృత్యానికి తిరుమలై అవార్డును ప్రదానం చేశారు. ప్రముఖ సినీ నటులు ప్రసన్నకుమార్ చేతుల మీద శ్రేయ అవార్డును ఈ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రేయ ను అభినందిస్తూ ముమ్ముందు మరెన్నో అవార్డులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, నాట్యాచార్యులు అర్చన ఉషశ్రీ పాల్గొన్నారు.

# పాతపట్నం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆద్వర్యంలో సమావేశం



**పాతపట్నం ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం మండల కేంద్రంలో 17 వ తేదీన నిర్వహించనున్న అంగన్వాడి ల ధర్నా విషయంపై సమావేశమై వారి సమస్యలపైన చర్చించు కున్నారు.వారు మాట్లాడుతు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జూలై లో వేతనాలు పెంచుతాము, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదు. కావున అంగన్వాడీ సమస్యలు పరిష్కారంచేయాలని కోరుతూ ఫిబ్రవరి 17 వ తేది ప్రాజెక్టు ఆఫీసు వద్ద ధర్నాల్లో అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశంలోని శ్రామిక మహిళలను మరొకసారి మోసం చేసింది. స్కీం వర్కర్లకు, ఆహార భద్రతకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించింది. 2025-26 సంబంధించి ఐసిడిఎస్ కు కేవలం 21 960 కోట్లు కేటాయించారు 150 కోట్లు పెరుగుదల ఉన్నట్లు కనబడిన ద్రవ్యోల్బణం పరిగణలో తీసుకుంటే బడ్జెట్ కేటాయింపులు వాస్తవ తగ్గుదల ఉంది. మన దేశంలో 37% మంది పిల్లలు ఎదుగుదల లేకుండా బాధపడుతున్నారు. 17% మంది బరువు తక్కువ ఉన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 8.8 లక్షలు మంది ఐదు సంవత్సరాలలో పిల్లలు మరణిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో భేటీ బచావో బేటి పడావో నినాదాలు గానే మిగిలినవి. 2017 నుండి అనుబంధ పోషకాహారానికి నిధులు పెంచకపోగా ఈ బడ్జెట్లో ఒక్కొక్క బిడ్డకి ఐదు పైసలు పెంచడం హాస్యాస్పదంగా ఉంది.ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయింది. అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 నుండి వేతనాలు పెంచలేదు. 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని చేసిన తీర్పు అమలు లేదు. గుజరాత్ హైకోర్టు అంగన్వాడిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పు కూడా అమలకు ఈ బడ్జెట్ లో ఎటువంటికేటాయింపులు లేవు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక బడ్జెట్ ని ప్రవేశపెట్టారు.మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యూటి అమలుకు కేంద్రంలో బిజేపి ప్రభుత్వం మీద ఎలాంటి ఒత్తిడి తీసుకురావటంలేదు. ఫిబ్రవరి 24 నుండి మన రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని ప్రకటించారు. ఈ నేపధ్యంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఫిబ్రవరి 17 వ తేదీన ఈ క్రింది కోర్కెలు పరిష్కారం చేయాలని ప్రాజెక్టు కార్యాలయాల దగ్గర జరిగే ధర్నాల్లో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మిని వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ వారి ప్రధాన డిమాండ్ లను తెలియచేసారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/- లు ఇవ్వాలి. గ్రాట్యూటీ అమలుచెయ్యాలి.రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలి.హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలి.సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి. సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలి.సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20 వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలుచేయాలి.పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలి. అన్నియాప్లు కలిపిఒకేయాప్ మార్పుచేయాలి.పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి.మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలి. వేతనంతోకూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలు ఇవ్వాలి.ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. 5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలి.జీవోఇవ్వాలి. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలంటూ ప్రధాన డిమాండ్లను తెలియచేసారు..

## కాండ్రేగుల సత్యనారాయణ మృతి వైసీపీ కి తీరనిలోటు మాజీమంత్రి శ్రీరంగనాధరాజు.



**పోదూరు /ఆచంట, ఫిబ్రవరి17,ప్రజాజ్యోతి న్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో మాజీ సొసైటీ అధ్యక్షులు, వైస్సార్సీపీ పార్టీ సీనియర్ నేత కాండ్రేగుల సత్యనారాయణ (64) మృతి చెందటం వైసీపీ కి తీరని లోటని మాజీ మంత్రివర్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు అన్నారు. సోమవారం కొడమంచిలి లో అయన స్వగృహం నందు కుటుంబ సభ్యులను పరామర్శించి అయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం చేస్తు నిబద్ధత గల రాజకీయ నాయకుడుగా నిలిచారాని కొనియాడారు. అయన సుదీర్ఘకాలం వైసీపీ బలోపేతం కోసం కృషి చేశారన్నారు.అయన చేసిన సేవలను కొనియాడారు, అనంతరం. ఆచంట కవురుపాలెంలోని వైసీపీ నేత కేతా ఆంజినేయులు తండ్రి రామారావు ఇటీవలే మృతిబిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాధ రాజు అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు.ఆయనతో పాటు వైసీపీ నాయకులు ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వర రావు, ఎంపిటిసి ఉల్లం రామానుజం కుక్కల కిరణ్, పెచ్చెట్టి సత్యనారాయణ,కేతా తాతరావు, కాండ్రేగుల కనకయ్య,ఆచంట మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్,మాజీ జెడ్పిటిసి ముప్పాలవెంకటేశ్వరరావు, ఎంపిటిసి లు యల్లమెల్లి బేబీ రాజేష్,వైసీపీ నాయకులు మన్నె సుబ్బారావు,సాక సురేష్,జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, శీలబోయిన నాగేంద్ర, కోటే శశిమధు, పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్, చికిలే శేఖర్,ల బొరుసురాంబాబు,నేలపాటి సురేష్,పుచ్చకాయల నాగార్జున తదితరులు సంతాపం తెలిపారు.

# టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇవ్వడంలో విఫలమైంది

**గోరుముద్ద పథకం కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసారు**

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..**




**పాతపట్నం ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి న్యూస్** టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇవ్వడంలో విఫలమైందని ఆరోపిస్తూ, పాతపట్నం మాజీ ఎంఎల్ఏ శ్రీమతి రెడ్డి శాంతి గారు అవలంబిస్తున్న విధానాలు కీలక పథకాలను అస్తవ్యస్తం చేశాయని, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో బడి పిల్లలకు మధ్యాహ్నం భోజనం అందించే పథకం కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. గోరుముద్ద అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం మెనూని సవరించి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా విద్యార్థుల పోషకాహారాన్ని మెరుగుపరచడానికి ప్రారంభించిన సంక్షేమ పథకం. గోరుముద్ద పథకాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2020 జనవరి 21 న ?974 కోట్ల బడ్జెట్తో ప్రారంభించారు. 2021 మే నాటికి ప్రభుత్వం మొత్తం ?1600 కోట్లు ఖర్చు చేయడంతో 45,854 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారు. పాఠశాల విద్యా శాఖ జగనన్న గోరుముద్ద పథకం పనితీరును పర్యవేక్షించడానికి అంచనా వేయడానికి పాఠశాల విద్యాశాఖ కమీషనరేట్లో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసారని గుర్తు చేసారు అలాగే మొబైల్ యాప్ను కూడా ప్రారంభించింది. నుంచి 10 తరగతి పిల్లలకు దాదాపు 38లక్షల మంది పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించమన్నారు అలాగే ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ సిలబస్, బైలింగువల్ టెక్ట్స్బుక్స్, ఐఎఫ్ఎపీ ప్యానెల్స్.. విద్యార్థులకు ట్యాబులు కూడా పంపిణీ చేశామన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు అమలు చేసిన ప్రభుత్వం వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం అని గుర్తు చేశారు.కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లలకు పురుగుల అన్నం పెడుతుండడంతో ఆ భోజనం చేయలేక విద్యార్థులు అల్లాడి పోతున్నారని సగం మంది ఇంటి నుండి క్యారేజి తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.గోరుముద్ద పథకం పేరు మార్చి డొక్కా సీతమ్మా పేరు పెట్టిన ప్రభుత్వం, నాణ్యతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందిని చెప్పారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీ లను మార్చి ఏకంగా 40 వేల మంది సహాయకులను తొలగించింది అన్నారు.మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహణ కోసం కేంద్రం 60 శాతం వాటా భరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిర్వహణ పై చిత్త శుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగనన్న పాలనలో 16 రకాల పదార్థాలతో రోజుకో మెనూతో బడి పిల్లలకు గోరుముద్ద పథకం కింద పౌష్టికాహారం అందించడం తో పాటు పథకం పర్యవేక్షణకు పాఠశాల విద్యాశాఖ కమీషనరేట్లో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసారని గుర్తు చేసారు.


## జర్నలిస్ట్ రామారావుపై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే.



**పోదూరు /ఆచంట.ఫిబ్రవరి 17,ప్రజాజ్యోతి న్యూస్.** జర్నలిస్టు రామారావుపై టిడిపి మండల అధ్యక్షుడు గొల్ల వేణుగోపాలనాయుడు అకారణంగా దుర్భాసలాడి దాడి చేసి చంపేస్తానని బెదిరించడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని ఆచంట మండలం ప్రజాశక్తి విలేఖరి పి మోహన్ రావు అన్నారు. టిడిపి అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు విలేకరిపై దాడి చేయడానికి నిరసిస్తూ సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం తాసిల్దార్ జి కనకరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్రావు మాట్లాడుతూ జర్నలిస్ట్ రామారావు తన విధి నిర్వహణలో ప్రజా సమస్యలు అభివృద్ధి పనులు తెలుసుకునేందుకు వెళ్తే ఆ విలేఖరి పై టిడిపి మండల అధ్యక్షులు బూతు పురాణం చేసి దుర్భాషలాడి మా మంత్రిపై వార్తలు రాస్తే చంపేస్తానని బెదిరించడం, దౌర్జన్యం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా ఆ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు పి మోహన్ రావు, బివి నాగేశ్వరరావు, జై మోహన్,రాజశేఖర్, వీరాంజనేయులు, రంగారావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం





**- విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కూటమి సర్కార్**

**- మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు దిశగా చర్యలు**

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే ద్యేయం**

**- ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**

**పొందూరు , ఫిబ్రవరి 17 :** ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేయడమే ద్యేయంగా మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నాడు ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్రంలో కొన్ని పాఠశాలలను మోడల్ ప్రమరే పాఠశాలలుగా మారుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మోడల్ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మోడల్ ప్రైమరీ పాఠశాలలో కచ్చితంగా ఐదుగురు ఉపాధ్యాయులు ఉంటారన్నారు. వీటితో పాటు కొన్ని యూపీ పాఠశాల స్థాయిని ఉన్నత పాఠశాలలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ మర్పులతో పొందూరు మండలం లో ఇప్పటి వరకు ఉన్న 154 మంది ఉపాధ్యాలు సంఖ్య 250కి పైగా పెరుగుతుందన్నారు. మేజర్ పంచాయతీలో సమస్య గా ఉన్న 163/1 సర్వే నంబర్ సమస్య వారం రోజుల్లో పరిష్కారం అవుతుందని, రిజిస్ట్రేషన్లు యధావిధిగా జరుగుతాయని చెప్పారు. పలు శాఖలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మన్మథ రావు , మాజీ ఎంపీపీలు కూన ప్రమీల , సువ్వారి దివ్య , ఎంపీటీసీలు వాడగా పద్మ , అనకాపల్లి వాణి ,తం డ్యాం ఎంపీటీసీ వడగా పార్వతీ, ఉప ఎంపీపీ వండాన శ్రీదేవి , సర్పంచులు బుడుమూరు పోలినాయుడు , పప్పల వేణిగోపాలం ,ప్రభుత్వ అధికారులు ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం, ఐ.సి.డి.ఎస్ పి. ఓ అనురాధ , ఏ.పి. ఓ పైల శ్రీనివాసరావు , ఏ. ఓ బి బాబ్జీ , మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ , పి.ఆర్ డి.ఈ చంద్ర శేఖర్ , డాక్టర్ అనీల్ ,అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రమౌళి,వార్డెను లోలుగు నూకరాజు ,బాలికల వసతి గృహ సంక్షేమ అధికారులు పద్మావతి , శ్రీదేవి ,పలు శాఖల అధికారులు,
తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం



పొందూరు , ఫిబ్రవరి 17 : అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని ఐ.సి.డి.ఎస్ పి. ఓ అనురాధ పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రధమ సర్వ శిక్షా అభియాన్ సమక్షంలో పొందూరు హై స్కూల్ లో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా తరగతులు ఈ నెల 18,19,20 తేదీల్లో అలాగే 22,24,25 తేదీల్లో ఆరు రోజుల పాటు జరుగుతున్నట్లు ఆమె తెలియజేశారు . అంగన్వాడీ లలో విద్యా నాణ్యతను మెరుగు పరచి , ఆరు సంవత్సరాల లోపు గల పిల్లల అందరి సమగ్ర అభివృద్ధిని పెంపొందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు.

# అంగన్వాడిలకు వేతనాలు పెంచాలని ప్రాజెక్టు వద్ద ధర్నా

**సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు**

**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు :** ప్రత్తిపాడు గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపులోని భాగంగా సోమవారం సంత మార్కెట్ వద్ద ఉన్న ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు,%ఖుఖీ% జిల్లా కార్యదర్శి రామలింగేశ్వరరావు ప్రాజెక్టు అధ్యక్ష,కార్యదర్శు కాకరపల్లి సునీత,అల్లాడి లక్ష్మీ మాట్లాడుతూ గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాదయాత్ర సందర్భంలో అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకపోవడంతో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు చారిత్రాత్మకమైన పోరాటం చేపట్టారని, సుదీర్ఘ పోరాట సందర్భంలో జులైలో వేతనాలు పెంచుతామని అలాగే మరో పదకొండు రకాల డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇచ్చారని తెలిపారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మినిట్స్ కాపీ హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక దఫాలుగా మంత్రుల నుండి ముఖ్యమంత్రి వరకు విన్నవించుకున్నారని, కాని నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ధరల విపరీతంగా పెరుగుతున్నప్పటికీ 2019 నుండి ఈనాటి వరకు అంగన్వాడి కార్మికుల జీతాలు పెరగలేదని కానీ వారిపై ప్రభుత్వ అనేక రకాలుగా యాప్ల పేర్లతో, నూతన విధానాలతో పని భారాలు పెంచుతుందే తప్ప వారి ఆర్థిక కష్టాలు మాత్రం గుర్తించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలు గ్రాడ్యుయేట్లకు అర్హులేనని 2022 లోనే సుప్రీంకోర్టు తీర్పు



ఇచ్చిందని, ఆ తీర్పు అనుగుణంగా చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టోలో అంగన్వాడీలకు గ్రాడ్యుట్ అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు పూర్తిగా విస్మరించారని వాపోయారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో దాదాపుగా 5600 మినీ సెంటర్లు ఉన్నాయని ఈ సెంటర్లలో మినీ వర్కర్లకు తక్కువ వేతనంతో ఎక్కువ పనిభారాలు జరుగుతున్నాయని, వీటన్నింటి పరిష్కారం కొరకు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ప్రభుత్వ సర్వేలు నివేదికలు అందిస్తున్న ప్రభుత్వం మాత్రం జీవోను విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ప్రభుత్వం 7వేల రూపాయలు వేతనం వస్తున్న అంగన్వాడీలకు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అందివ్వలని అనేక సర్కిల్ లో ఉన్నప్పటికీ ప్రభుత్వం వారికి మోసం చేస్తుందని, అలాగే అంగన్వాడి మరణనంతరం దహన కార్యక్రమాలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని మినిట్స్ కాపీలో ఉన్నప్పటికీ, దానిని ఏదో గొప్పగా అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం చెప్పుకోగ కేవలం 15 వేల రూపాయలు మాత్రమే అందివ్వడం దుర్మార్గమని, పేదలకు ఇచ్చే పరిహారంలో కూడా ఐదు వేల రూపాయలు తగ్గించివ్వడమంటే ప్రభుత్వం ఏ స్థాయిలో దిగజారుతుందో అర్థమవుతుందని అన్నారు. కావున పెండింగ్లో ఉన్న సెంటర్ బిల్లులు, టిఏ బిల్లులు, కావెంట్, ఈవెంట్ బిల్లులు రెండు సంవత్సరాల నుంచి లేకుండా నిలిచిపోయాయని వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రానున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి సమస్యలపై చర్చించాలని, అంగన్వాడి జీతాలు పెంచాలి, మినీలకు జీవోలు విడుదల చేయాలి, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని, సంక్షేమ పథకాలు, గ్రాడ్యుయేట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రాజుబాబు ,కె.హేమవత, టి.నాగసత్యవతి,ఎన్.అమలావతి,కె.మరియా,ఎం.వి.పద్మవతి, పి.జ్యోతి,పి.భవానీ,ఎంనాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రహదారి భద్రత, నిబంధనలు పాటించాలి..





**జిల్లా కలెక్టర్ ప్రశాంతి..**

**మాసోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్..**

**ఆర్ట్స్ కళాశాల, ఐ ఎస్ టీ, ఇంటర్, ఉన్నత పాఠశాలలకు చెందిన 63 విద్యార్థులకి బహుమతి ప్రధానం..**

**ద్విచక్ర వాహన చోధకులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి..**

**వేగం కన్నా ప్రాణం మిన్న..**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రోడ్డుభద్రత, నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రమాణాలు పాటించడం లో భాగంగా రోడ్డు ప్రమాదాలు, రహదారి నియమ నిబంధనలు పై నిరంతరం చర్చ జరగాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపు ఇచ్చారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 ముగింపు వేడుకలకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. తెలిసే అందరం ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించే తప్పులు చేస్తామని, అది మనకు ఒక అలవాటుగా మారిందని పేర్కొన్నారు. ఇతరులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి వంక తప్పు చేసినట్లు చూస్తామని, అదే ట్రాఫిక్ నిబంధనలు మనం ఉల్లంఘిస్తే అదే కరెక్ట్ అనే భావన అనేది ఉండకూడదు అన్నారు. నిబంధనలు పాటించడం మన కర్తవ్యమని ప్రతి ఒక్కరు రహదారి భద్రతా ప్రమాణాలను పాటించినప్పుడు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉందని తెలిపారు.రహదారి భద్రత ప్రమాణాలను పాటిస్తున్నామా లేదా అన్నది, ప్రతి ఒక్కరూ ఎవరికి వారే స్వీయ ఆలోచన చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. వేగం కంటే ప్రాణం విలువైనది అన్న సత్యం అందరికీ తెలిసినప్పటికీ కొన్ని సందర్భాల్లో మనం చేసే కొద్ది పాటి నిర్లక్ష్యం వల్ల ఇతరుల ప్రాణాలను కోల్పోయిన సందర్భాలను చూస్తూన్నామన్నారు. మనం చేసే తప్పు కంటే ఎదుటి వారు చేసిన తప్పు వలన ప్రమాదాల బారిన పడడం జరుగుతోందని, దీనివలన వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు భవిష్యత్తు ఊహించలేమని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.శబ్ద కాలుష్యం నేడు ఎదుర్కొంటున్న సమస్య లలో ప్రధాన కారణం, సైలెన్సర్స్ నిబంధన ప్రకారం లేకపోవడం తద్వారా ఇతరులకు ఇబ్బంది కలగడం జరుగుతొందన్నారు. తల్లితండ్రులు పిల్లలకు రహదారి భద్రత నియమాలు పై అవగాహన కల్పించడం తప్పనిసరి. నేడు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం అలవాటుగా మారిందన్నారు. యువత తమ వంతుగా చుట్టుపక్కల జరుగుతున్న ప్రమాదాలను, ఘటనలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు అప్రమత్తం ఉండడం మరింత మందికి స్ఫూర్తిని కలిగించేలా ఉండాలని సూచించారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలిసిన పాటించక పోవడం, వేగ నియంత్రణ సూచికలు ఉన్నా, వాటిని పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన స్వచ్ఛంద సంస్థలు, ఆటోమొబైల్ సంస్థలు, ఆర్ట్స్ కాలేజీ, ఎన్సీసీ విభాగం, ఇతర పాఠశాలలు, సన్ రైజర్స్ రైడింగ్ క్లబ్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

ముగింపు వేడుకల్లో వక్తృత్వం పోటీల్లో ఆర్ట్స్ కాలేజీ ఎమ్మెస్సీ విద్యార్థులు పిఎల్ శ్రీ హర్ష , జి దేవేంద్ర వర్మ , వి. సౌందర్య , ఆర్వీఎస్ ఆదిత్య నాయుడు లకు, వ్యాస రచన పోటీల్లో ఎమ్మెస్సీ విభాగంలో కే అయ్యప్పస్వామి, కే సత్యవాణి, ఎస్ కోకిల లక్ష్మి , సిహెచ్ కార్తీక్ , జూనియర్ ఇంటర్ విభాగంలో వి ఎస్ ఎస్ ఎల్ దుర్గా , కే సాయి , సిహెచ్ తేజస్వి , ఉన్నత పాఠశాల విద్యార్థులు జే చైత్ర శ్రీ , ఆర్ సాయి మణికంఠ , కే మాధుర , టీ దీక్షిత రమ్య , ఏ. జోషిత శ్రీ , డి సాత్విక , అగ్రికల్చర్ బీటెక్ విద్యార్థులు ఎస్ లలిత కుమారి , బి ఇందు తేజేశ్వని , ఇ. లోవ హర్షిణి లు విజేతలుగా నిలిచారు. వీరికి కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. సన్ రైజర్స్ రైడింగ్ క్లబ్ కు షీల్డ్ అందచేసారు. జిల్లాకు చెందిన 29 స్వచ్ఛంద సంస్థలు, ఆటో మొబైల్ కంపెనీలు , డ్రైవింగ్ స్కూల్ ప్రతినిధులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి, హెచ్, సంపత్ కుమార్, ఎమ్, రవికుమార్, జి. రాంనారాయన్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె. చైతన్య సుమా , పి. వి. వి. సాయి కుమార్, ఆర్టీవో కార్యాలయం అధికారులు, సిబ్బంది , విద్యార్థులు,తల్లితండ్రులు, ఉపాధ్యాయులు , అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అధిక లోడు ఉంటే కఠిన చర్యలు..

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి..**

**ఇసుక రవాణా చేసే వాహనాల పై మోటార్ వాహన చట్టం కింద కేసులు నమోదు..**

**ఇసుక రవాణా సమయం లో వాహనం పై భాగం కవర్ తో కప్పాలి..**

**జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ దిశా నిర్దేశం**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అధిక లోడు తో ఇసుక రవాణా చేస్తున్న, భద్రత ప్రమాణాలు పాటించని ఇసుక రవాణా చేసే వాహనాలపై మోటార్ వాహన చట్టం కింద కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి హెచ్చరించారు. ఇందుకు సంబంధించి మినిట్స్ లో కమిటీ సమావేశం నిర్ణయం వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 15 ఓపెన్ సాండ్ రీచ్ లలో నిర్దేశించుకున్న 10,39,350 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఇసుక కు సంబంధించి 7,35,766 లభ్యత ఉందన్నారు. వేమగిరి- కడియపులంక 2022-1 కార్యకలాపాలు లేనందువల్ల రద్దు చేస్తున్నట్లు, జీడిగుంట



2022-13 కోర్ట్ కేసు వలన పెండింగ్ లో, ములకల్లంక-కాటవరం 2022-9 ర్యాంపు నిర్మాణం లో ఉన్న దృష్ట్యా కార్యకలాపాలు జరగటం లేదని తెలిపారు. ఏడు తీర ప్రాంత దాటిన ప్రాంతాల్లో 3.18 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. చట్టబద్ధమైన క్లియరెన్స్ ప్రక్రియలో 57,82,950 మెట్రిక్ టన్నుల లో ఫిబ్రవరి 13 నాటికి ఏడు రీచెస్ పబ్లిక్ హియరింగ్ పూర్తి అయిందని, సింగవరం, కాటవరం లో మార్చి 4 న, కుమారదేవరం మార్చి 5 న పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొత్తగా కడియం, పెరవలి తీపర్రు లో రెండు, నిడదవోలు లో జీడిగుంట ఏ, బి , పందలపర్రు డ్రాఫ్ట్ మైనింగ్ ప్లాన్ ఆమోదించడం జరిగిందని. మార్గదర్శకాలను అనుసరించి ఈలోగా చట్టబద్ధమైన ప్రక్రియ సమాంతరంగా పూర్తి చేయడానికి చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇసుక రవాణా చేసే సమయంలో అధిక లోడ్ తో పాటు, భద్రత విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇప్పటికే పలు ఫిర్యాదులు అందాయని, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. మోటార్ వాహన చట్టం ప్రకారం అటువంటి వాహనాలను గుర్తించి జరినామా విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రిచ్ ల నిర్వహణ ఏజెన్సీ ద్వారా ఆయా ప్రాంతాల్లో కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా రహదారుల నిర్వహణ బాధ్యతలను చేపట్టాలని, వీటిని మినిట్స్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఎడి మైన్స్ డి ఫణి భూషణ్ రెడ్డి, ఇరిగేషన్ సిఈ కే. నరసింహ మూర్తి, ఇతర అధికారులు వై శ్రీనివాస్, ఆర్ సురేష్, ఆనంద్ బాబు, నాగ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమైక్య నెలవారి సమావేశం




**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** ప్రత్తిపాడు మండల మహిళా సమైక్య నెల వారి సమావేశ కార్యక్రమంలో సమైక్య అధ్యకురాలు లోవకుమారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశమునకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అద్దంకి శ్రీనివాసరావు హాజరయ్యారు ఈ సమావేశంలో మహిళ శక్తి సంఘాలు పనితీరు గ్రామ సంఘాల పనితీరు అలాగే శ్రీ నిధి ఉన్నతి మరియు సిఐఎఫ్ బ్యాంకు రుణాలు రికవరీ మీద అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే ఎం ఎఫ్ ఐ రుణాలు పై అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగింది అలాగే మండల సమైక్యలో జరుగుచున్న కార్యక్రమాల వివరాలు ఏపిఎం వెంకట్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే సంఘాల గ్రేడింగ్ ని మెరుగుదల గురించి మండల సమాఖ్య కార్యకర్త కార్యవర్గ సభ్యులను అడగడం జరిగింది తర్వాత మండల సమాఖ్య ఆవరణలో మొక్క నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం వి ఆర్ కుమార్ బాబు హాజరై ప్రధానమంత్రి సూర్యగర్ మరియు ఈ శ్రమ గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్ సీసీలు శ్రీనివాస్ శ్రీను నాగరత్నం నాగేశ్వరరావు హాజరు కావడం జరిగింది

## కాలువ గట్లు పటిష్టంగా చేయాలి తాసిల్దార్



**కాకినాడ జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** సోమవారం ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ అధ్యక్షతన జరిగింది జిల్లాకలెక్టర్ ఆదేశముల మేరకు సాగునీటిసంఘాలు అధ్యక్షులు మెంబర్లు మరియు వ్యవసాయ శాఖ మరియు శాఖల తో సంయుక్త సమావేశము నిర్వహించారు ఈ సమావేశములో మండల వ్యవసాయ అధికారి ప్రత్తిపాడు వారు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రత్తిపాడు మరియు ఇరిగేషన్ ఏఈ మరియు నీటిసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు... ఈ సమావేశములో రైతులు అందరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్ లో ప్రతీ ఒక్క రైతు నమోదుచేసులోవలసినదిగా తెలియ జేయడమైనది.కాలువగట్లు బలహీనముగా ఉన్న చోట్ల పటిష్టముగా ఏర్పాటు చేయవలసినదిగా నీటిసంఘాల అధ్యక్షులు ఇళ్ల అప్పారావు కోరారు

## పిపికెట్లతోనే కోళ్ల ఫారం సందర్శించాలి జిల్లా కలెక్టర్

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లాలో బర్డ్ ఫ్లూ బారిన పడిన కోళ్ల ఫారం కు సంబంధించి వార్తలు కవర్ చేసే నిమిత్తం ఎటువంటి ప్రీకాషన్స్ తీసుకోకుండా కొంతమంది మీడియా వారు కోళ్ల ఫార్మ్ కు వెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు ఎవరైనా మీడియా వారు బర్డ్స్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ వార్తలు కవర్ చేయడానికి వెళ్లాలనుకుంటే పశుసంవర్ధక శాఖ అధికారులు సమాచార శాఖ అధికారులు అనుమతి తీసుకుని తగు సూచనలు జాగ్రత్తలు తీసుకొని కోళ్ల పామ్ కు వార్తలను కవర్ చేయడానికి వెళ్లాలని జాగ్రత్తలు తీసుకోకుండా వెళ్లినట్లయితే మిగిలిన కోళ్లకు కూడా ఇన్ఫెక్షన్ వ్యాపించే అవకాశం ఉందని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ విషయాన్ని మీడియా వారు గమనించాలని జిల్లా కలెక్టర్ కోరారు

## పోలీస్ సిబ్బంది సంక్షేమం, సౌకర్యాలకు ప్రాధాన్యం..

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..**



**అనకాపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమానికి, వారి సౌకర్యాల మెరుగుదల కు అధిక ప్రాధాన్యత ఇస్తామని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బందితో ఎస్పీ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశంలో పోలీసు కార్యాలయం విభాగాల వారీగా సమీక్ష చేపట్టి, ఉద్యోగుల పనితీరు, సేవల నిర్వహణ, అలాగే విభాగాల పనితీరును ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక అంశాలను చర్చించారు. పోలీసు సిబ్బంది అభివృద్ధి, వృత్తి పరమైన శిక్షణ, సంక్షేమ పథకాలు, అలాగే వారి సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉద్యోగుల్లో స్ఫూర్తిని పెంచేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అంతేకాకుండా పోలీస్ సిబ్బందికి మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు తగిన మార్గదర్శకాలను ఇచ్చారు. నూతన విధానాలు, సాంకేతికత వినియోగం, మరియు కార్యాలయం ను మరింత సమర్థంగా మార్చే విధంగా పలు సూచనలు చేశారు. సమావేశంలో మినిస్టీరియల్ సిబ్బంది తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జిల్లా పోలీస్ సిబ్బందికి మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఏ.వో ఏ.రామ్ కుమార్, సెక్షన్ సూపరింటెండెంట్ లు కె.వి.వరలక్ష్మి, పి.శేషు, ఎన్.వి.గిరిబాబు మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్




**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్ ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ సోమవారం సందర్శించారు లైంగిక వేధింపులు గృహ హింస బాల్య వివాహాలు వరకట్న వేధింపులు అక్రమ సంబంధాలు ఈవ్ టీజింగ్ బెదిరింపులు మహిళల అక్రమ రవాణా సోషల్ వెబ్సైట్ల ద్వారా జరిపే నేరాలు మాదకద్రవ్యాలకు లోనై హింసించడం ఇంటి నుంచి గెంటేయడం పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా 181కు కాల్ చెయ్యవచ్చునని ఎస్పీ తెలిపారు ఫిర్యాదు తీవ్రతను బట్టి సఖీ కేంద్రంలో సోషల్ కౌన్సెలర్ లీగల్ కౌన్సెలర్లు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని సూచించారు అవసరం అయితే పోలీసుల సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అతివల సమస్యల సత్వర పరిష్కారానికి రక్షణ కల్పించేందుకు 2024 సెప్టెంబర్ నెలలో బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని చెప్పారు ఇందులో పోలీసు వైద్య, న్యాయ మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారని చెప్పారు మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు మహిళల ఒంటరిగా ఉండి ఆశ్రయం కావలసి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే తక్షణం సఖి వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం కలిగిస్తారని ఎస్పి తెలిపారు గరిష్టంగా 5 రోజుల వరకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు బాపట్ల జిల్లాలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 32 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు 18 సంవత్సరాలు లోపు పైబడిన వారు ఎవరైనా సంప్రదించవచ్చని చెప్పారు వారికి ఐదు రోజులు పాటు ఆశ్రయం కల్పించడంతోపాటు భోజనం ఇతర వసతులు కల్పించడం సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందుకు ఏర్పాటు చేసిన గదులు వంటగది కౌన్సిలింగ్ రూమ్ మెడికల్ చెకప్ రూమ్ స్టాఫ్ రూమ్ లను ఎస్పీ తనిఖీ చేశారు రికార్డు లను పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు సహాయం కోసం వచ్చిన బాధిత మహిళల సమస్యలు పరిష్కరిస్తున్న విధానం గురించి సిబ్బందిని ప్రశ్నించారు సఖి వన్ స్టాప్ సెంటర్ గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు బాధిత మహిళల ఆశ్రయం కోసం వారి సమస్య పరిస్కారం కోసం సఖి వన్ స్టాప్ సెంటర్ ఆశ్రయించినప్పుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు వ్యవహరించవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి పలు సూచనలు చేసినారు సహృదయభావనతో వ్యవహరిస్తూ బాధిత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి కృషిచెయ్యాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషారాణి ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ను కలసిన శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కలమట.వెంకటరమణ.



**మెలియాపుట్టి ఫిబ్రవరి17, ప్రజా జ్యోతి న్యూస్..** మెలియాపుట్టి మండలం మారేడుకోట గ్రామంలో కిడ్నీ బాధితులకు సంఖ్య పెరగటంతో అ గ్రామంలో ఆరోగ్య పరీక్షలు చేపట్టి, ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పించాలని తెలిపారు.– ఆఫ్షోర్ రిజర్వాయర్ వలన నిర్వసీతులై పలాస నియోజకవర్గం టెక్కలిపట్నం సమీపంలో నిర్వసీత గ్రామంల్లో నివాసం ఉంటున్న మెలియాపుట్టి మండలం చీపురపల్లి ప్రజలకు మౌలిక వసతులు, విధ్యుత్ ద్వీపలు, వీధిలో సిమెంట్ రోడ్లు డ్రైన్లు మంజూరు చేయమని తెలిపారు..వేసవి సమీపిస్తుండటంతో ప్రజలకు మంచినీటిని అందించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి తెలిపారు...

# రాజకీయ వివక్షతలో దళిత అధికారిని బలి చేశారు

## ఎస్ఈ సంపత్ కుమార్ బదిలీని వెంటనే ఆపాలి జేఏసీ సాకే హరి

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కుల వివక్షత ఉన్నతాధికారులను వెంటాడుతూ కాటేస్తోందని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.విద్యుత్ శాఖ ఎస్ఈ కొమ్ము సంపత్ కుమార్ అక్రమ బదిలీ ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని సాకే హరి పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆదిలోనే విధుల్లో చేరడాన్ని కుల దురంకారంతో వ్యతిరేకించారని విద్యుత్ శాఖ సీఎండి చైర్మన్ ఉత్తర్వులన్నప్పటికి మంత్రి అండదండలతో రెండు రోజులు అడ్డుకోవడం జరిగిందన్నారు.అప్పట్లో ఎస్సీ,ఎస్టీ విద్యుత్,ప్రజా సంఘాలు ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు.విధి నిర్వహణలో అనుభవము నిజాయితీ అన్ని కలిగి ఉన్నప్పటికీ దళిత అధికారి ఉన్నత స్థానంలో ఉండడం ఇష్టం లేకనే అనేక అవినీతి ఆరోపణలున్న వ్యక్తిని ఎస్ఈగా మంత్రి సిఫారసు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.రాష్ట్రంలోనే ఎస్ ఈ స్థానంలో ఒక దళిత అధికారి కొనసాగుతుంటే దానిని కూటమి ప్రభుత్వంలోని అగ్రకులాల వారు జీర్ణించుకోలేక బదిలీ వేటు వేయడం సిగ్గుచేటన్నారు.ఎస్ ఈ సంపత్ కుమార్ రాజకీయ కులవివక్షత బదిలీని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.లేదంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సీఎండీ సంతోష్ రావుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# చేనేత కుటుంబాలకు రుణాలు మంజూరు దిశగా కలెక్టర్ సమీక్ష సమావేశం





**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఆర్థికంగా చేనేత కుటుంబాలు ఎదగడానికి అధికారులు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు చేనేత కుటుంబాల జీవన స్థితిగతులను మెరుగుపరుచుటకు తీసుకోవలసిన చర్యల పై సంబంధిత అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముద్ర పథకం కింద చేనేత కుటుంబాలకు చేయూత అందించేందుకు 1,044 మందికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని చెప్పారు ఇప్పటివరకు 76 మందికి మాత్రమే ఆయా బ్యాంకుల ద్వారా రుణాలు అందగా మిగిలిన 245 మందికి రుణాలు మంజూరైనాయని చెప్పారు జిల్లాలో మండలాల వారీగా చేనేత కుటుంబాల సర్వే జరిగిందని తెలిపారు జిల్లాలో 7794 చేనేత కుటుంబాలు ఉండగా అందులో 7217 కుటుంబాలు పనిచేస్తూ ఉండగా 581 కుటుంబాలు పనిచేయకుండా ఉన్నాయని సర్వే నివేదిక ద్వారా తెలుస్తుందన్నారు ఈ కుటుంబాలు 18 బ్యాంకుల పరిధిలోకి వస్తాయని ఎల్.డి.ఎం జిల్లా కలెక్టర్ కు వివరించారు 18 బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లకు గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు చేనేత జౌళి సహాయ సంచాలకులకు సర్వే రిపోర్ట్ ను అందజేయాలని డి ఎల్ డి వో అధికారులను కలెక్టర్ ఆదేశించారు సర్వే నివేదిక ప్రకారం ఈ రోజు నుండి బ్యాంకు అధికారులు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు రుణాలు మంజూరు లో ఆయా చేనేత కుటుంబాలను తనిఖీ చేసినప్పుడు అక్కడ మగ్గాలు లేవని ఎల్ డి ఎం కలెక్టర్ కు వివరించారు మగ్గాలు లేని కుటుంబాలు చేనేతకు సంబంధించి ఇతర వృత్తిలో ఉన్నారో తెలుసుకొని వారికి రుణాలు మంజూరు చేయాలని తెలిపారు రుణాలు మంజూరు చేయుటకు మార్జిన్ మనీ రూ 25 వేలు ముందుగా కట్టాలని కడితే గాని రుణాలు మంజూరు చేయడం లేదని సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నందున రుణాలు ఇవ్వడం లేదని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు కలెక్టర్ కు వివరించారు జిల్లాలో చీరాల వేటపాలెం భట్టిప్రోలు చెరుకూరు రేపల్లె మార్టూరు మండలాల లో నేత కార్మికుల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని సర్వే రిపోర్ట్ తెలుపుతుందని కలెక్టర్ తెలిపారు ఈ6 మండలాలలోని చేనేత కుటుంబాలను చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎల్ డి ఎం కలసి వ్యక్తిగతంగా వెళ్లి వారితో చర్చించి రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు సివిల్ స్కోర్ తక్కువగా ఉండి రుణాలు మంజూరు కానీ కుటుంబాలను గుర్తించి వారికి శ్రీనిధి కింద రూ 50 వేల నుండి రూ 60 వేల వరకు రుణాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు కలెక్టర్ సూచించారు నూరు శాతం చేనేత కుటుంబాలకు రుణాలు మంజూరు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రక్రియ సమర్ధంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళి కలు రూపొందించు కోవాలన్నారు చేనేతలకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు ఎల్ డి ఎం శివకృష్ణ డి.ఆర్.డి.ఏ పి.డి పద్మ, బాపట్ల డి.ఎల్.డి.ఓ సి.హెచ్ విజయలక్ష్మి చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల చీరాల రోడ్ లో ఉన్న కమ్మ కళ్యాణ మండపంలో బాపట్ల నియోజకవర్గ ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆర్సి ఇన్ చార్జ్ బొద్దుకూరి ధనరాజ్ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని నూతన వధూవరులు రత్న కిరీటి – నవీన్ కుమార్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ సాఫ్ట్వేర్ ప్రోపరేటర్ శేషు జర్నలిస్ట్ మార్పు ఆనంద్ కూటమి నాయకులు మందపాటి ఆంధ్రయ్య దగ్గుమల్లి రాణి నాగభూషణకుమారి శాలెం రాజ్ జిట్టా శ్రీనివాసరావు పల్లవ సరోజిని సుజాత ఆడే ఝాన్సీ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# అన్న క్యాంటీన్ తనిఖీ చేసిన - కమిషనర్



బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల పురపాలక సంఘము పరిధిలోగల సూర్యలంక రోడ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను సోమవారం మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు అన్న క్యాంటీన్ కి మధ్యాహ్నం భోజనానికి వచ్చిన ప్రజలతో కమిషనర్ నేరుగా వడ్డించే ఆహారం రుచి నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు స్వచ్ఛమైన త్రాగునీరు భోజనం చేసేవారికి అందించాలని సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి జబ్బర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చెత్త నుండి సంపద



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** చెత్త నుండి సంపద తయారీ కోసం కృషి చేయాలి డిపిఓ కె ఎల్ ప్రభాకర్ రావు గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి తడి చెత్తని పొడి చెత్తని వేరువేరుగా సేకరించి వర్మీ కంపోస్టు డ్రైవేస్టు అమ్మకాల ద్వారా పంచాయితీకి ఆదాయ వనరులు పెంచుకోవాలని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు చెప్పారు సోమవారం ఈస్ట్ బాపట్ల పంచాయతీలోని నందిరాజు తోటలో గల ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ని డిపిఓ ప్రభాకరరావు తనిఖీ చేశారు గ్రామంలో రోడ్ల పైన, బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పంచాయితీ సిబ్బందికి పలు సూచనలు చేశారు డిపిఓ తో పాటు బాపట్ల డి ఎల్ పి ఓ కుమారస్వామి ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి అయినంపూడి శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు

# కమలంలో పీక్స్ కు చేరిన అంతర్గత పోరు...

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీలో సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు?పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి. మొదటి విడతలో 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ? రెండో విడతలో నలుగురు పేర్లు ప్రకటించింది. దీంతో అధ్యక్షుల సంఖ్య 23కి చేరింది. మిగిలిన జిల్లాల్లో అధ్యక్ష ఎంపికను పెండింగ్‌లో పెట్టి ఊరిస్తూ వస్తోంది. అయితే అధ్యక్షుల ప్రకటనలో ఊరిస్తోందా.. లేక అనుకున్న వారికి ఇచ్చేందుకు యత్నాలా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో? ఆ వాదనలకు ఆజ్యం పోసినట్లు అయ్యిందనే కామెంట్స్ జోరుగా వినిపిస్తున్నాయిమహిళలకే పెద్దపీట వేస్తామంటూ ప్రేమ ఒలకబోసిన కమలం పార్టీ..ఇప్పటి వరకూ ప్రకటించిన 23 జిల్లాల అధ్యక్షుల్లో కేవలం ఒక్క మహిళకే అవకాశం ఇచ్చి..విమర్శలపాలవుతోంది. సంగారెడ్డి జిల్లా మినహాయిస్తే? హేమా హేమీలున్న జిల్లాలోనూ మహిళలకు.. ఒక్కరంటే.. ఒక్కరికీ కూడా అవకాశం ఇవ్వకపోవడంతో మహిళా నేతల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. అంతేకాదు? పార్టీలో పనిచేసే వారికి కాకుండా? ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా ముందు నుంచే వినిపిస్తున్నాయి.సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని భారతీయ జనతా పార్టీ చెబుతోంది. గ్రామీణ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నామని చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా నేతల తీరు కనిపిస్తోందని సొంత పార్టీలో చర్చ జరుగుతోందట. ఇప్పటికే.. బూత్, మండల స్థాయిలో కమిటీలను సైతం ఏర్పాటు చేశామని.. అందులో భాగంగానే ఆయా జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తున్నామని రాష్ట్రనాయకత్వం చెబుతున్న మాట. ఇప్పటికే 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని చెబుతున్న కాషాయ పార్టీ.. చెబుతున్న లెక్కలకు.. చేసే పనులకు పొంతన లేకుండా వ్యవహరిస్తోందని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. తాజాగా మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను

# పోలీసు,రెవెన్యూ, మైనింగ్, రవాణా శాఖాధికారులు నిరంతరం నిఘా ఉంచాలి

**కోరుట్ల :** నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు..సోమవారం రోజున కోరుట్ల మండలంలోని నాగులపేట, పైడిమడుగు,కథలాపూర్ మండలం సిరికొండ గ్రామాల్లోని ఇసుక రీచ్ వాగులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో నిల్వ ఉన్న ఇసుక డంపులను కలెక్టర్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నిల్వ ఉన్న ఇసుక డంప్ వెంటనే సీజ్ చేయాలని తాహసిల్దార్ కు ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్, రవాణా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు. సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని,నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన



ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి :** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, భూపాలపల్లి, మహాముత్తరం, మహాదేవపూర్ మండాలల్లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పటాకలు కాల్చుతూ జై బీఆర్ఎస్ , జై కేసీఆర్, అంటూ నినాదించారు. చిట్యాల మండల కేంద్రంలోని చిట్యాల సివిల్ దవఖానాలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడారు..రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు మండల యూత్ అధ్యక్షులు టౌటం నవీన్ మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క శ్రీదేవి ఎరుకొండ రాజేందర్ మడికొండ రవీందర్ రావు



కట్రేవుల కుమార్ సాద మల్లయ్య నాగరాజు పాండ్రాల విరాస్వామి చిలుముల రమణ చారి దుదిపాల తిరుపతి రెడ్డి పెరుమడ్ల రవీందర్ ఏరుకొండ రఘు వెంకట్ నాయక్ పల్లే శశిధర్ రెడ్డి దామర రాజు రాకేష్ భానోత్ శ్రీనివాస్ నాయక్ పోషాల రాజు నరేష్ మొగిలి కట్టేకొల్ల పెద్ద రాజు సాదా రాజు కుస ప్రశాంత్ కట్కూరి రాజేందర్ అశోక్ ప్రశాంత్ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే చంద్రబాబు ఆశయం

**హంద్రీ నీవా ప్రాజెక్టుకు తొలి ఆద్యుడు అన్న ఎన్టీఆరే**

**కియా,హంద్రీ నీవా ప్రాజెక్టులు సత్యసాయి జిల్లాకు వరం**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**బుక్కపట్నం :** రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం జానకంపల్లి వద్ద రూ. 425 కోట్లతో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పనుల్లో బాగా వేగం పుంజుకున్నాయని గుర్తు చేశారు . ముఖ్యంగా కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు తీసుకురావడానికీ తొలి అధ్యుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.అదేవిధంగా సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా గొల్లపల్లి ప్రాజెక్టు నీళ్లు రావడం వల్లనే కియా లాంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. కియా, హంద్రీ నీవా ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరమన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం ఉండదని దీనివల్ల 1 టిఎంసి నీరు పొదుపు అవుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లు నింపడానికి కాలువల ద్వారా నీరు పారిశు పక్కల ప్రాంతాల భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు దీనివల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో వీటి వల్ల సుమారు 6లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. రాయలసీమ మరో కోస్తా ఆంధ్రగా మారి దీనివల్ల వ్యవసాయం పండ్ల తోటలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇలాంటి మంచి పనులు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మాస పుత్రిక అని అభివర్ణించారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అపర భగీరథుడు అని అన్నారు.హంద్రీ నీవా ప్రాజెక్టు రాకతో ఈరోజు అనంతపురం సత్యసాయి జిల్లాల్లో అంతర్జాతీయ పరిశ్రమలు వచ్చాయంటే హంద్రీ నీవా ప్రాజెక్టే కారణమన్నారు. అందుకు ప్రధాన ఆద్యుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే సాధ్యమైందని అన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాలనుంచి జీడిపల్లి రిజర్వాయర్కు కృష్ణా జిల్లాలు తీసుకొచ్చి అక్కడి నుంచి రెండో దశలో గొల్లపల్లి ,మారాలా చెర్లోపల్లి రిజర్వాయర్లను నింపితే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరిగి ఇది మరో కోస్తా ఆంధ్రగా మారుతుందనన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని చెరువులకు సరిపడే నీళ్లు తీసుకురావాలి అంటే ఇలాంటి లైనింగ్ పనులు చేయడం వల్ల కొన్ని టీఎంసీలు నీరు పొదుపు అవుతుందని తెలిపారు. ఈ లైనింగ్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో బివిస్సార్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ వల్ల కొన్నిచోట్ల బ్రిడ్జిలు లేకపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటికి బ్రిడ్జిలు సత్వరమే నిర్మించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు విడుదల చేసే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గానికి రెండు త్రాగినీటి ప్రాజెక్టులు తీసుకొచ్చి త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ,బిఆర్ఎస్ డైరెక్టర్ పూర్ణ ప్రసాద్ ప్రతినిధులు వెంకట్రావు మంజునాథ్, స్థానిక ఆర్డిఓ సువర్ణ ,ఇరిగేషన్ ఎస్ ఈ స్వరూప్ , డి.ఎస్.పి విజయ్ కుమార్ ఇరిగేషన్ ఈఈ మురళి , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ , టిడిపి నాయకులు గంగాధర్ వెంకటనారాయణ రెడ్డి సుబ్బారెడ్డి బాలు , యశోద , లావణ్య ,మంజు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

జగిత్యాల : గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు



స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు దరఖాస్తులు



మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి ఆదరణ తగ్గింది. సోమవారం ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీఓ రాణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికకు కేవలం నాలుగు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. నాలుగు దరఖాస్తులు కూడా పట్టా భూములని రీ సర్వేలో ప్రభుత్వ భూమిగా నమోదయాయని, తిరిగి వాటిని తమ పేర్ల మీద ఆన్లైన్లో సవరించాలని దరఖాస్తులు వచ్చాయి. పిజిఆర్ఎస్ కు గతంలో మాదిరిగానే చాలామంది మండల స్థాయి అధికారులు గైహాజరయ్యారు. పలువురు అధికారులు ఉదయం 11:30 సమయంలో పిజిఆర్ఎస్కు హాజరవడం గమనార్హం.ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తమూడు మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు హాజరుకాని అధికారుల నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందజేస్తామని అలాగే పిజిఆర్ఎస్ కు వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తంఎంపీడీఓ రాణెమ్మ, మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్, ఈఓఆర్డి ఈశ్వర స్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, ఏపీఓ రామన్న, ఎంఈఓ జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు విషరహిత కూరగాయలు తీసుకోవాలి



**సి.బెళగల్ :** సి.బెళగల్ మండలంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి కూరగాయలను, ఆకుకూరలు అమ్మకాలను కొనసాగిస్తారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని కొండాపురం, ముడుమాల, కంపాడు గ్రామాల పరిధిలోని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను ప్రతి సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు కూరగాయల అమ్మకాలు చేపడతారని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విషరహితమైన ఆకుకూరలు, కూరగాయలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్, విఆర్వో రఫీ, ప్రకృతి వ్యవసాయ రైతులు రమేష్, పరుశరాముడు, తరుణ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ కాలేదని బ్యాంకు ఎదుట బైకును తగలబెట్టిన రైతు

**నాగర్ కర్నూల్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని బరోడా బ్యాంక్ ఎదుట బైకును రైతు తగలబెట్టాడు. రుణమాఫీ కాలేదని మనస్థాపానికి గురై బ్యాంకు ఎదుట తన బైకును గోలగుండం గ్రామానికి చెందిన చందు అనే రైతు తగులబెట్టాడు. పోలీసులు బాధితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కెసిఆర్ అంటే ప్రజలకు ఓ భావోద్వేగం: హరీష్ రావు

**హైదరాబాద్ :** నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ఉద్యమం కోసం నిరంతరం పాటు పడ్డ వ్యక్తి కెసిఆర్ అని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కెసిఆర్ అంటే ప్రజలకు ఓ భావోద్వేగమని తెలిపారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఈ మధ్య రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 20-20 మ్యాచ్ ఆడుతున్నానని అంటున్నారని అయితే ఆయన 20-20 ఆడేది డబ్బు సంచుల కోసమని చెప్పారు. కానీ, కెసిఆర్‌కు అన్నివచ్చు.. అవసరమైతే డిఫెన్స్ ఆడతారని లేదంటే సిక్స్ కూడా కొడతారని హరీష్ రావు స్పష్టం చేశారు.

## కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని అధికారులకు సిఏం రేవంత్ రెడ్డి అదేశం

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు రాష్ట్ర సర్కారు శుభవార్త అందించింది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని సర్కారు అదేశించింది. ఈ మేరకు సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లు పరిశీలించారు. ఎటువంటి ఆలస్యం లేకుండా కార్డులను జారీ చేయాలని తెలిపారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కోడ్ అమలులో లేని జిల్లాల్లో కార్డుల పంపిణీ చేయాల్సిందిగా.. రేవంత్ స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల కోసం లక్షల దరఖాస్తులు రాగా.. కార్డు ఉన్నవాళ్లు కూడా మళ్లీ కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా రేషన్ కార్డుల పంపిణి జరగాలని సిఎం ఆదేశించారు.

## ఘనంగా సౌత్ ఆఫ్రికాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జోహాన్నెస్‌బర్గ్ :** ప్రియతమ జననేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సౌత్ ఆఫ్రికాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ ఎన్నారై సౌత్ ఆఫ్రికా శాఖ అధ్యక్షుడు నాగరాజు గుర్రాల ఆధ్వర్యంలో



జరిగింది. సౌత్ ఆఫ్రికాలోని జోహాన్నెస్‌బర్గ్ లో కోర్ కమిటీ సభ్యులు మరియు కమ్యూనిటీ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేశారు. సాయి కిరణ్ నల్ల, అరవింద్ చికోటి, వెంకట్ రావు తాళ్లపల్లి, రాంబాబు తోడుపు నూరి, నామా రాజేశ్, సాయి కిరణ్ వేముల, రవీందర్ నల్లబాపని తదితర సభ్యులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు అందరూ కేసీఆర్ గారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు

# ఎర్ర మిరపకాయలు ఎక్కువగా తింటే..?



ఎర్ర మిరపకాయలు భోజనానికి రుచిని తెస్తాయి. అయితే మితిమీరిన మిరపకాయల వినియోగం ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అధికంగా తినడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, పొట్టలో మంట, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తుతాయి. కొంతమందికి అలర్జీలు, చర్మంలో రాషెస్ కూడా రావచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. మిరపకాయల్లోని మసాలా పదార్థాలు జీర్ణాశయాన్ని ప్రభావితం చేస్తాయి. అధిక మోతాదులో తీసుకుంటే లివర్, కిడ్నీపై ప్రభావం పడే అవకాశం ఉంది. కొందరికి అధిక ఉష్ణోగ్రత కారణంగా చెమటలు ఎక్కువగా వస్తాయి. అధిక మిరపకాయల తినడం వల్ల రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంది. నిద్రలేమి, మైగ్రేన్, గొంతులో మంట వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చు.ఎర్ర మిరపకాయలు ఎక్కువగా తింటే జీర్ణవ్యవస్థలో ఇబ్బంది కలుగుతుంది. కడుపు నొప్పి, వికారం, వాంతులు, కడుపులో మంట వంటివి వస్తాయి. శరీరం తొందరగా బయటకు పంపడానికి ప్రయత్నించడం వల్ల విరేచనాలు కూడా అవుతాయి. యాసిడ్ రిఫ్లక్స్ అంటే కడుపులోని ఆమ్లం అన్నవాహికలోకి రావడం. దీనివల్ల గుండెల్లో మంట కలుగుతుంది. ఎర్ర మిరపకాయలు అన్నవాహికను చికాకు పెట్టడం వల్ల లేదా కడుపులో ఎక్కువ ఆమ్లం ఉత్పత్తి చేయడం వల్ల ఈ లక్షణాలు ఎక్కువ అవుతాయి. మిరపకాయలకు కారం రుచిని ఇచ్చే కాప్సైసిన్ అనే పదార్థం నోరు, గొంతులో మంట కలిగిస్తుంది. ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఆహారం, నీరు తీసుకోవడం కూడా కష్టం అవుతుంది. కాప్సైసిన్ చర్మానికి తగిలితే మంట పుడుతుంది. కొంతమందికి ముఖ్యంగా సున్నితమైన చర్మం లేదా మిరపకాయల అలెర్జీ ఉన్నవారికి ఎర్రటి దద్దుర్లు, దురద, వాపు వస్తాయి. ఎర్ర మిరపకాయలు తాకిన తర్వాత కళ్ళు రుద్దుకుంటే కాప్సైసిన్ తీవ్రమైన చికాకు కలిగిస్తుంది. దీనివల్ల కళ్ళు ఎర్రబడటం, మంట, తాత్కాలికంగా దృష్టి మందగించడం జరుగుతుంది. కారంగా ఉండే ఆహారం వల్ల పుండ్లు వస్తాయని ఇంతకుముందు నమ్మేవారు. కానీ ఇప్పుడు చేసిన పరిశోధనల ప్రకారం ఇది నిజం కాదు. అయితే పుండ్లు ఉన్నవారు ఎర్ర మిరపకాయలు తింటే లక్షణాలు ఎక్కువ అవుతాయి. మరింత ఇబ్బంది కలుగుతుంది. ఎర్ర మిరపకాయలకు రక్తం గడ్డకట్టకుండా చేసే గుణం ఉంది. కానీ ఎక్కువ మొత్తంలో తింటే రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రక్తం పలుచబడే మందులు వేసుకునే వారికి ఇది ప్రమాదకరం. కిడ్నీలు రక్తం నుండి వ్యర్థాలను ఫిల్టర్ చేస్తాయి. ఎర్ర మిరపకాయలు ఎక్కువగా తినడం వల్ల ఈ అవయవాలపై ఎక్కువ భారం పడుతుంది. దీనివల్ల కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

# తింటున్న పనీర్ అసలైనదేనా..



పన్నీర్.. పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ల నుంచి పాల కేంద్రాల వరకు వీటిని విక్రయిస్తున్నారు. మా పనీర్ మంచిదంటే మాది మంచిదంటూ పోటీపడి మరీ మార్కెటింగ్ చేసుకుంటున్నారు. ఇంతకీ స్వచ్ఛమైన పనీర్ ను ఎలా గుర్తించాలి? సాధారణంగా పన్నీర్‌ను పాలతో తయారు చేస్తారనే విషయం తెలిసిందే. అయితే కొందరు కల్తీగాళ్లు మాత్రం పాలకు బదులుగా వెజిటేబుల్ నూనె, పిండి, రసాయనాలు లాంటివి వాడి తయారు చేస్తున్నారు. దీనిని అనలాగ్ పన్నీర్ లేదా సింథటిక్ పన్నీర్‌గా పిలుస్తారు. రుచిలో, చూడ్డానికి నిజమైన పన్నీర్‌లాగే ఉంటుంది. కానీ తింటే మాత్రం ఆరోగ్యం పాడవ్వడం ఖాయం. సాధారణ పన్నీర్‌తో పోల్చిన ఈ సింథటిక్ పన్నీర్ తయారీ సగం ధరకే అవుతుంది. ఈ కల్తీ పన్నీర్ వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కడుపు నొప్పి, గ్యాస్, కడుపుబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు దీర్ఘకాలంగా ఈ కల్తీ పన్నీర్ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. నకిలీ పనీర్ గట్టిగా, రబ్బరు లాగా ఉంటుంది. మృదువుగా, స్పాంజి లాగా ఉంటే దాన్ని అసలైన పనీర్ గా గుర్తించవచ్చు. కాబట్టి మీరు కొనుగోలు చేసేటప్పుడు దానిని తేలికగా నొక్కి చూడండి. అది అసలైనదా లేదా నకిలీదా అని సులభంగా తెలుస్తుంది. ఒరిజినల్ పనీర్ నీటిలో కరగదు. పనీర్‌ను నీటిలో వేసినా దానిని గుర్తించవచ్చు. దీని కోసం ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక పనీర్ ముక్కను వేయండి. అది కరగడం ప్రారంభించినా, లేదా దాని నుండి తెల్లటి నురుగు వస్తున్నా అది నకిలీదని తెలిసిపోతుంది. మీరు ఇప్పటికే అసలైన పనీర్ ను రుచి చూసి ఉంటే కల్తీ చేసిన దానిని తేలికగా గుర్తుపట్టేస్తారు. కల్తీ చేసిన పనీర్ పిండిలా ఉంటుంది. చేతితో నలిపి చూసినప్పుడు అది పిండిలా మారిపోతుంది. అసలైన పనీర్ కాస్త గుల్లగుల్లగా ఉండి సాఫ్ట్ గా ఉంటుంది. నలిపి చూసినా ముద్దగా ఉంటుందే తప్ప పిండిలా ముద్ద కాదు.

# పానీ పూరీ తినడానికి వెళ్తున్నారా?

పానీ పూరి ని ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా పానీ పూరి తింటుంటారు. కొందరు వీటిని ఇంట్లోనే తయారు చేసుకుని తింటే, చాలా మంది మాత్రం బయట రోడ్డుపై కనిపించే పానీపూరి బండి వద్దకు వెళ్లి తింటుంటారు. మరీ ముఖ్యంగా యూత్ సాయంత్రం అయితే చాలు తమ స్నేహితులతో కలిసి పానీ పూరి తినడానికి గల్లీల్లో, వీధుల్లో ఉండే బండి వద్దకు వెళ్తుంటారు. ముఖ్యంగా అమ్మాయిలు ఎంతో ఇష్టంగా ఈ పానీ పూరి తింటారు. అయితే ఇలా లొట్టలేసుకొని తినే పానీ పూరితో అనేక అనారోగ్య సమస్యలు దరి చేరే అవకాశం ఉంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే చాలా వరకు గల్లీల్లో ఉండే పానీ పూరీ బండ్ల వద్ద శుభ్రత అనేదే ఉండదు. ఒక వైపు చెత్తచెదారం. మరో వైపు వాహనాల నుంచి వచ్చు దుమ్ము ధూళిఇ, ఇదంతా పక్కన పెడితే పానీ పూరీ వేసే వ్యక్తి చేతులు శుభ్రం చేసుకోకుండా అందరికీ ఒకే చేతితో పెట్టడం. ఇంక కొంతమంది అయితే పానీపూరీలను నీటిలో ముంచేటప్పుడు చేతి వేళ్ల గోర్లు కూడా తీసుకోరు. దీంతో అనేక వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. అదే విధంగా, పానీపూరీలో వేసే పచ్చిమిర్చి అల్సర్‌ను పెంచుతుంది. అలాగే మైదాపిండి, రుచి కోసం ఎక్కువ ఉప్పు వేయడం వంటివి చేస్తారు. ఇవి మన రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీస్తాయి.



ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయి. మరీ ముఖ్యంగా పానీ పూరీలో వాడే నీరు అక్కడి దుమ్ము, ధూళితో చాలా వరకు కలుషితం అవుతాయి. అందువలన ఇది తినడం వలన అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడుతాయంట. అపరిశుభ్రమైన ప్రాంతంలో పానీ పూరి తినడం వలన టైఫాయిడ్, మూత్ర పిండాల వ్యాధి, క్యాన్సర్, దగ్గు జలుబు లాంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది అం టున్నారు ఆరోగ్య నిపుణులు. అందువల్లనే వీలైనంత వరకు పానీ పూరికి చాలా దూరంగా ఉండాలంట. లేదా ఇంట్లోనే తయారు చేసుకొని తినడం ఉత్తమం అంటున్నారు వైద్యులు.

## మలబద్ధకానికి విరుగుడు కాకర రసం!



కాకరకాయ ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఇంట్లో పెద్దవాళ్లు చెబుతుంటారు. కానీ రుచి చేదుగా ఉంటుంది కాబట్టి, దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కానీ మీకు తెలుసా? కాకరకాయ జుట్టు, చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో కూడా బలేగా ఉపయోగపడుతుంది. కాకరకాయ రసంలో విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది మధుమేహం, మలబద్ధకం, జలుబు, ఉబ్బసం, కడుపు వ్యాధులతో సహా వివిధ శారీరక సమస్యలను సులభంగా పరిష్కరిస్తుంది. అయితే కాకరకాయ రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మంపై మొటిమలను శాశ్వతంగా నివారించవచ్చు. కాకరకాయ రసం మొటిమల మచ్చలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. నిజానికి, కాకరకాయ రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల యవ్వనంగా, ఆరోగ్యంగా ఉండటానికి బలేగా ఉపయోగపడుతుంది. కాకరకాయ రసంలో కొద్దిగా నిమ్మరసం కలుపుకుని ఉదయం నిద్ర లేచిన తర్వాత ఖాళీ కడుపుతో త్రాగాలి. రుచి కోసం అందులో కొంచెం తేనె జోడించవచ్చు. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి పనిచేస్తుంది. ఈ రసం పొడి చర్మ సమస్యలను తొలగించడానికి అద్భుతంగా పనిచేస్తుంది. కాకరకాయ రసాన్ని ఒక కంటైనర్‌లో తీసుకుని రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. మధ్యాహ్నం బయటి నుండి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత, కాకరకాయ రసంలో దూదిని ముంచి, దానితో ముఖాన్ని తుడుచుకోవాలి. ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. దీనివల్ల చర్మంపై ముడతలు తొలగిపోతాయి. ఎండలో కమిలిపోయిన చర్మానికి కాంతిని పునరుద్ధరించడానికి కాకరకాయ రసం గొప్పగా పనిచేస్తుంది. బయటి నుంచి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత, ముఖానికి కాకరకాయ రసాన్ని రాసుకుని 5 నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా వారానికి కనీసం మూడు సార్లు చేయాలి. నల్లటి చర్మం త్వరగా మాయమై మామూలు స్థితికి వస్తుంది. కానీ చర్మానికి మాత్రమే కాదు. ఇది జుట్టు సమస్యలను తొలగించడంలో కూడా ఎంతో సహాయపడుతుంది. ముఖ్యంగా చుండ్రుతో బాధపడేవారు వారానికి కనీసం 3 రోజులు కాకరకాయ రసాన్ని తలకు రాసుకుని మసాజ్ చేసుకోవాలి. అలాగే చిన్న వయసులోనే జుట్టు తెల్లబడటం లేదా జుట్టు రాలడం ఉంటే, వారానికి మూడు సార్లు కాకరకాయ రసంలో నిమ్మరసం కలిపి తలకు మసాజ్ చేసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత షాంపూతో తలస్నానం చేసుకోవాలి. ఇలా చేస్తే సమస్య సులభంగా పరిష్కారం అవుతుంది.



# ఈ ఆకులను రోజంతా నీటిలో నానబెట్టి రాత్రి నిద్రకు ముందు తాగారంటే!

కొత్తిమీరలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు ఉన్నాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అనేక రకాల సమస్యలను పరిష్కరిస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొత్తిమీర ఆకులను రోజంతా నీటిలో నానబెట్టి, పడుకునే ముందు తాగడం చాలా మంచిది. దీనిలోని ప్రయోజనకరమైన లక్షణాలు ఆరోగ్య సమస్యలను వాటి ప్రారంభ దశలలోనే నివారించడంలో సహాయపడతాయి. కొత్తిమీర సువాసన బలేగా ఉంటుంది. అందుకే ఏ రకమైన వంటకాల్లోనైనా దీన్ని తప్పనిసరిగా వినియోగిస్తుంటారు. ఇది వంటల రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలతో నిండిన శక్తివంతమైన ఆకుకూర. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అనేక రకాల సమస్యలను పరిష్కరిస్తాయి. కొత్తిమీర ఆకులను నీటిలో నానబెట్టి, పడుకునే ముందు ఆ నీటిని తాగడం లేదా మెత్తగా రుబ్బుకుని తాగడం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు వాటి ప్రారంభ దశలోనే తొలగిపోతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. రాత్రిపూట కొత్తిమీర నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ఈ నీటికి ఆ శక్తి ఉందని వైద్యులు కూడా చెబుతున్నారు. సాధారణంగా అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను నివారించడానికి రాత్రిపూట కొత్తిమీర నీటిని తీసుకోవచ్చు. దీనిలోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అదనంగా, కొత్తిమీర నిర్విషీకరణ లక్షణాలను కలిగి ఉంటుంది. శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. ఇది మూత్రపిండాల పనితీరును ప్రేరేపిస్తుంది. ఇది రక్తాన్ని కూడా శుద్ధి చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కొత్తిమీర నీళ్లు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కొత్తిమీర నీరు తక్కువ కేలరీలు కలిగిన పానీయం. ఇది జీవక్రియను పెంచుతుంది. కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. పడుకునే ముందు ఈ నీటిని తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. కాలక్రమేణా బరువు కూడా తగ్గుతారు. కొత్తిమీరలో మనసును ప్రశాంతపరిచే లక్షణాలు ఉంటాయి. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది బాగా నిద్రపోవడానికి కూడా సహాయపడుతుంది. అందుకే రాత్రిపూట ఈ నీటిని తాగడం వల్ల నాడీ వ్యవస్థ సడలింపు పొందుతుంది. ప్రశాంతమైన నిద్రని ప్రేరేపిస్తుంది. విటమిన్లు అధికంగా ఉండే కొత్తిమీర నీరు రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

## బిజినెస్

# అదానీ సంపద ఆవిరి

### రూ.లక్ష కోట్లు వెనక్కి




భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. ఈ నెలలో గడిచిన రెండు వారాల్లో ఎఫ్‌పీఐలు నికరంగా రూ.21,272 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. గత నెలలో ఏకంగా రూ.78,027 కోట్లు తరలిపోయా యి. అంటే, ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పీఐలు దాదాపు రూ.లక్ష కోట్ల (రూ.99,299 కోట్లు) పెట్టుబడులను తరలించేశారు. అమెరికా సుంకాల వడ్డింపులతో అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. మరోవైపు డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరాశపరచడం, రూపాయి క్షీణత మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక డాలర్ మరింత బలపడింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ కాస్త తగ్గుముఖం పడితే ఎఫ్‌పీఐలు మళ్లీ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. అయితే బాండ్ మార్కెట్లో మాత్రం ఎఫ్‌పీఐలు తమ పెట్టుబడులను కొనసాగించారు. గత రెండు వారాల్లో దాదాపు రూ.1,500 కోట్లకు పైగా ఇన్వెస్ట్ చేశారు.

### బజాజ్ కన్స్యూమర్ చేతికి విశాల్ పర్సనల్ కేర్

bajaj CONSUMER CARE
Banjara's touch of nature

హైదరాబాద్‌కు చెందిన ఎఫ్ఎంసీజీ సంస్థ విశాల్ పర్సనల్ కేర్‌లో 100 శాతం వాటాలను రూ.120 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు బజాజ్ కన్స్యూమర్ కేర్ ప్రకటించింది. రెండు విడతల్లో ఈ వాటాలను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. తొలుత 49 శాతం వాటా, అనంతరం మిగిలిన 51 శాతం వాటాను దక్కించుకోనున్నట్లు తెలిపింది. 1991లో కార్యకలాపాలు ప్రారంభించిన విశాల్ పర్సనల్ కేర్‌కు ఉన్న విస్తృత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా దక్షిణాది మార్కెట్లో తమ ఉత్పత్తులను మరింత చేరువ చేసే అవకాశం లభించనుందని బజాజ్ కన్స్యూమర్ కేర్ ఎండీ జైదీప్ నంది తెలిపారు. అలాగే, విశాల్ పర్సనల్ కేర్‌కు చెందిన హెయిర్ అండ్ స్కిన్ కేర్ ఉత్పత్తుల బ్రాండ్ 'బంజారాస'ను ఉత్తరాది మార్కెట్‌కు పరిచయం చేయనున్నట్లు ఆయన చెప్పారు. కాగా, బజాజ్ కన్స్యూమర్ కేర్ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్‌గా బజాజ్ ఆల్మండ్ డ్రాప్స్ ఉంది. అలాగే ఫేషియల్ కిట్స్, హెర్బల్ పౌడర్స్, అలోవేరా జెల్స్, షాంపూలు, హెయిర్‌కేర్ పౌడర్స్ సహా పలు రకాల ఉత్పత్తులను విక్రయిస్తోంది.

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు, సంకాల నిర్ణయాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు విలవిలాడుతున్న సంగతి తెలిసిందే. భారత్ దళాల్ స్ట్రీట్ కూడా వరుసగా 8 సెషన్లూ పాతాళం వైపు పరుగులు తీస్తోంది. కోట్లాది మంది చిన్న మదుపర్ల సొమ్మును విదేశీ సంస్థాగత మదుపర్లు కొల్లగొట్టకుపోయారు. స్టాక్ మార్కెట్లు వరుస పతనాల ఫలితంగా బిలియనీర్ల నికర ఆస్తుల విలువ సైతం తగ్గిపోయింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో 23వ స్థానానికి పడిపోయారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల సూచిక ప్రకారం ఆయన నికర ఆస్తుల విలువ ఈ నెల 14న (శుక్రవారం) ఒక్క రోజే 2.73 బిలియన్ డాలర్ల మేర పడిపోయింది. మన కరెన్సీలో చెప్పాలంటే దాని విలువ రూ.23,660,495,500. ఇప్పుడాయన నికర ఆస్తుల విలువ 66.1 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది గౌతమ్ అదానీ నికర ఆస్తుల విలువ 12.6 బిలియన్ డాలర్లు తగ్గింది. ఈ నేపథ్యంలో ఇప్పుడాయన ఆసియా సంపన్నుల జాబితాలో మూడో స్థానానికి దిగజారే అవకాశం ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీ నికర ఆస్తుల విలువ కూడా ఈ ఏడాది 4.55 బిలియన్ డాలర్లు తగ్గింది. ప్రపంచ సంపన్నుల జాబితాలో ఆయన 17వ స్థానంలో ఉన్నారు. ఆయన నికర ఆస్తుల విలువ ప్రస్తుతం 86.1 బిలియన్ డాలర్లు. హెచ్‌సిఎల్‌కు చెందిన శివ్ నాడర్ ఈ సంవత్సరం 4.14 బిలియన్ డాలర్లు కోల్పోయారు. షాపూర్‌జీ మిస్త్రీ 2.18 బిలియన్ డాలర్లు, అజిమ్ ప్రేమ్‌జీ 188 మిలియన్ డాలర్లు, సావిత్రి జిందాల్ 5.20 బిలియన్ డాలర్లు, సన్ ఫార్మాకు చెందిన దిలీప్ సంఘ్వీ 3.40 బిలియన్ డాలర్లు కోల్పోయారు. ప్రపంచంలో నికర ఆస్తుల విలువను భారీగా కోల్పోయిన వారి జాబితాలో ఎలన్ మస్క్ మొదటి స్థానంలో నిలిచారు. ఆదాయ సముపార్జనలో మార్క్ జూకర్‌బర్గ్ ప్రథమ స్థానంలో ఉన్నారు. ప్రపంచంలో అత్యంత సంపన్నుడైన మస్క్ ఈ ఏడాది 34.1 బిలియన్ డాలర్ల నికర విలువను కోల్పోయారు. దీంతో ఇప్పుడాయన ఆస్తుల నికర విలువ 398 బిలియన్ డాలర్లకు తగ్గింది. మరోవైపు ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా వేదికల సీఈఓ మార్క్ జూకర్‌బర్గ్ నికర ఆస్తుల విలువ ఈ సంవత్సరం 52 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ప్రపంచ సంపన్నుల జాబితాలో 259 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన రెండో స్థానంలో నిలిచారు.




# సరికొత్త రూపంలో కొత్త వ్యాగన్ ఆర్

దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇప్పుడు తన కొత్త తరం వ్యాగన్ ఆర్‌పై పని చేస్తోంది. ఇది త్వరలో మార్కెట్లోకి విడుదల కానుంది. ఈ సంవత్సరం ఆటో ఎక్స్‌పో 2025లో ఫ్లెక్స్ ఫ్యూయల్ (ఇథనాల్)తో నడిచే కొత్త వ్యాగన్ ఆర్‌ని మారుతి ఆవిష్కరించింది. మీడియా నివేదికల ప్రకారం.. కంపెనీ ఈసారి హైబ్రిడ్, ఫ్లెక్స్ ఇంధనంతో తదుపరి తరం వ్యాగన్ ఆర్‌ను మార్కెట్లోకి విడుదల చేయనుంది. ఇది కంపెనీ మొట్టమొదటి ఫ్లెక్స్ ఇంధన కారు అని నివేదికలు చెబుతున్నాయి. ఇది మాత్రమే కాదు ఈ కారు ఢిల్లీలోని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ ఇథనాల్ టెక్నాలజీ ఎగ్జిబిషన్‌లో కూడా ప్రదర్శించారు. మారుతీ ఫ్లెక్స్ ఫ్యూయెల్ వ్యాగన్ ఆర్ దేశంలో స్థానికంగా తయారవుతుంది. ఇది ముడి చమురు దిగుమతుల ను తగ్గించి, పచ్చని వాతావరణాన్ని పెంపొందిస్తుంది. ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్ ఏదైనా 20%, 85% ఇథనాల్-పెట్రోల్ ఇంధనంపై నడవనుంది. ఫ్లెక్స్ ఇంధనంతో పాటు కంపెనీ ఈ కారును హైబ్రిడ్ వెర్షన్‌లో కూడా తీసుకురానుంది. అందిన సమాచారం ప్రకారం.. కొత్త వ్యాగన్ ఆర్‌లో కొత్త ఇంజన్ ఇవ్వవచ్చు. దీనితో పాటు హైబ్రిడ్ టెక్నాలజీని కూడా ఇందులోకి తీసుకురావచ్చు. సుజుకి దీనిని హైబ్రిడ్ టెక్నాలజీతో జపాన్‌లో పరిచయం చేయనుంది. ఇందులో 0.66 లీటర్ సామర్థ్యం గల హైబ్రిడ్ ఇంజన్ అందించనున్నారు. దీనితో వజుబు ట్రాన్స్‌మిషన్ అందించబడుతుంది. ఇది కాకుండా కొత్త వ్యాగన్ ఆర్ డిజైన్ కూడా అప్‌డేట్ కానుంది. ఈ కారణంగా వ్యాగన్ దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారు. ఇప్పుడు ఇది చాలా సరసమైనదిగా ఉండబోతోంది. కొత్త వ్యాగన్ ఆర్ భారతదేశంలో ఎప్పుడు లాంచ్ చేయబడుతుందనే దానిపై ఇంకా సమాచారం రాలేదు. అయితే ఈ ఏడాది మార్చి తర్వాత కంపెనీ ఈ వాహనాన్ని విడుదల చేయగలదని తెలుస్తోంది. ఈ సంవత్సరం మారుతి సుజుకి తన మొదటి జువని లాంచ్ చేస్తుందని, ఆ తర్వాత ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్‌ను కూడా లాంచ్ చేయవచ్చుని సమాచారం. రాబోయే కాలంలో కంపెనీ బయోగ్యాస్ కార్లపై కూడా దృష్టి సారించనుంది.




## స్పోర్ట్స్

# 'జట్టు నుంచి తప్పించారు.. అతడు మాట్లాడేందుకు సిద్ధంగా లేడు.. అందుకే'

తాను అవకాశాల కోసం అడిగే వ్యక్తిని కాదని టీమిండియా వెటరన్ క్రికెటర్ అజింక్య రహానే అన్నాడు. తనను జట్టు నుంచి ఎందుకు తప్పించారో తెలియదని.. ఈ విషయం గురించి మేనేజ్‌మెంట్ నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని పేర్కొన్నాడు. సౌతాఫ్రికా పర్యటన సందర్భంగా తనకు పిలుపునిస్తారని ఆశగా ఎదురుచూశానని.. అయితే, సెలక్టర్లు మరోసారి మొండిచేయే చూపారని ఆవేదన వ్యక్తం చేశాడు.

**జట్టులో అవకాశాలు కరువు**

కాగా ఒకప్పుడు టీమిండియా టెస్టు జట్టు వైస్ కెప్టెన్ గా వెలుగొందిన అజింక్య రహానే.. తాత్కాలిక సారథిగా ఆస్ట్రేలియా గడ్డపై భారత్‌కు విజయం అందించాడు. విదేశాల్లోనూ మెరుగైన రికార్డు కలిగి ఉన్న ఈ ముంబై బ్యాటర్‌కు గత కొన్నేళ్లుగా జట్టులో అవకాశాలు కరువయ్యా యి. అయితే, దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటి.. ఐపీఎల్‌లోనూ తనను తాను నిరూపించుకున్న రహానే.. అనూహ్యంగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ -2023 ఫైనల్(ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా)కు ఎంపికయ్యాడు. అనంతరం వెస్టిండీస్ పర్యటనలో టెస్టు వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్ పొందాడు. కానీ ఆ టూర్లో వైఫల్యం తర్వాత రహానేకు మళ్లీ సెలక్టర్ల నుంచి పిలుపురాలేదు. ఈ క్రమంలో దేశీ క్రికెట్‌పై దృష్టి సారించిన అతడు.. ముంబై కెప్టెన్‌గా గతేడాది రంజీ ట్రోఫీ టైటిల్ అందుకున్నాడు. టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలోనూ సత్తా చాటాడు. ఇక ప్రస్తుతం రంజీ సెమీ ఫైనల్స్‌తో బిజీగా ఉన్న అజింక్య రహానే టీమిండియా పునరాగమనం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ.. "జట్టు నుంచి నన్ను ఎందుకు తప్పించారని ప్రశ్నించే రకం కాదు. అసలు మేనేజ్‌మెంట్‌తో నాకు కమ్యూనికేషన్ లేదు. చాలా మంది వెళ్లి మాట్లాడమని చెప్పారు.




**అతడికి మాట్లాడే ఉద్దేశం లేనప్పుడు**

అందుకు నేను సిద్ధంగా ఉన్నా.. ఎదుటి వ్యక్తి కూడా అందుకు సుముఖంగా ఉండాలి కదా!.. ఒకవేళ అతడికి మాట్లాడే ఉద్దేశం లేనప్పుడు నేను పోరాడటంలో అర్థం ఉండదు. నేను నేరుగా అతడితోనే మాట్లాడాలనుకున్నా. అందుకే మెసేజ్‌లు చేయలేదు. ఎంత కష్టపడినా ఫలితం లేకుండా పోయింది" అంటూ టీమిండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ తీరుపై పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అదే విధంగా.. "డబ్ల్యూటీసీ ఫైనల్ తర్వాత నన్ను జట్టు నుంచి తప్పించడం బాధ కలిగించింది. తదుపరి సిరీస్‌లలో నన్ను ఆడిస్తారని అనుకున్నా. కానీ నా చేతుల్లో ఏం లేదు కదా! ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నాను. ఐపీఎల్‌లో కూడా ఆడితే మళ్లీ నన్ను పిలుస్తారేమో.

**రీఎంట్రీ ఇస్తా**

అయితే, సౌతాఫ్రికాలో పరిస్థితులు కఠినంగా ఉంటాయి. అందుకే టెస్టు సిరీస్‌కు నన్ను పిలుస్తారని ఆశించా. కానీ ఆ జట్టులో నాకు స్థానం దక్కలేదు. చాలా బాధగా అనిపించింది. అయినా.. ఇప్పుడు ఏం అనుకుని ఏం లాభం. అయితే, ఏదో ఒకరోజు తప్పకుండా మళ్లీ జట్టులోకి తిరిగి వస్తాననే నమ్మకం ఉంది" అని అజింక్య రహానే ఉద్వేగానికి లోనయ్యాడు. కాగా ఐపీఎల్-2025 మెగా వేలంలో భాగంగా డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ రహానేను కొనుగోలు చేసింది. రూ. కోటి యాభై లక్షలకు అతడిని సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఆస్ట్రేలియా చేతిలో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో టీమిండియా 3-1తో ఓడిపోయింది. తదుపరి టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడనున్న రోహిత్ సేన ప్రస్తుతం చాంపియన్స్ ట్రోఫీ టోర్నీతో బిజీగా ఉంది.

### మా జట్టుకు గట్టి పోటీ తప్పదు.. సెమీస్ చేరే జట్లు ఇవే: చాంపియన్స్ ట్రోఫీ విన్నింగ్ కెప్టెన్




చాంపియన్స్ ట్రోఫీ-2025 గ్రూప్ దశలో తమ జట్టుకు గట్టిపోటీ తప్పదంటున్నాడు పాకిస్తాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ టీమిండియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌ల జట్ల రూపంలో కఠిన సవాలు ఎదురుకానుందని పేర్కొన్నాడు. అయితే, సొంతగడ్డపై జరిగే ఈ టోర్నీలో పాకిస్తాన్ తప్పకుండా సెమీ ఫైనల్‌కు మాత్రం చేరుతుందని సర్ఫరాజ్ అహ్మద్ ధీమా వ్యక్తం చేశాడు. కాగా 2017లో చివరగా జరిగిన చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్లో పాక్ టైటిల్ గెలిచిన విషయం తెలిసిందే. నాడు సర్ఫరాజ్ అహ్మద్ కెప్టెన్సీలో లండన్ వేదికగా జరిగిన ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి టీమిండియాపై గెలుపొంది ట్రోఫీని ముద్దాడింది. ఎనిమిదేళ్ల అనంతరం ఇక ఇప్పుడు.. దాదాపు ఎనిమిదేళ్ల అనంతరం ఈ మెగా టోర్నీ మరోసారి జరుగనుండగా డిఫెండింగ్ చాంపియన్ హోదాలో పాకిస్తాన్ ఆతిథ్య హక్కులు దక్కించుకుంది. ఇక ఈ ఐసీసీ ఈవెంట్‌కు పాకిస్తాన్‌తో పాటు వన్డే వరల్డ్‌కప్-2023 ప్రదర్శన ఆధారంగా ఆస్ట్రేలియా, భారత్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్, ఇంగ్లండ్ అర్హత సాధించాయి. ఈ క్రమంలో ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-'ఎ'లో భారత్, పాకిస్తాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్.. గ్రూప్-'బి'లో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్ , ఇంగ్లండ్‌ను చేర్చారు. ఇక పాక్ వేదికగా ఫిబ్రవరి 19 నుంచి ఈ టోర్నీ మొదలుకానుండగా.. టీమిండియా మాత్రం తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడనుంది.

### 'భారత జట్టులో అతడు లేడు.. మీకు ఇదే మంచి ఛాన్స్'




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో బంగ్లాదేశ్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్టమైన టీమిండియాను ఢీకొట్టనుంది. ఫిబ్రవరి 20న దుబాయ్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో ఎలాగైనా భారత్‌ను ఓడించాలని బంగ్లా టైగర్స్ పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే దుబాయ్‌కు చేరుకున్న బంగ్లా జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. బంగ్లా క్రికెట్ జట్టు ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఈ టోర్నీకి ముందు వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను బంగ్లాదేశ్ క్లీన్ స్వీప్ చేసింది. అదేజోరును ఈ మినీ వరల్డ్‌కప్‌లోనూ కనబరచాలని బంగ్లా జట్టు భావిస్తోంది. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ గాయం నుంచి కోలుకుని తిరిగి రావడం బంగ్లాకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో బంగ్లాదేశ్ మాజీ ఓపెనర్ ఇమ్రాల్ కైస్ తమ జట్టుకు పలు సూచనలు చేశాడు. భారత జట్టులో బుమ్రాలేని లోటును బంగ్లా సొమ్ముచేసుకోవాలని కైస్ అభిప్రాయపడ్డాడు. "భారత్ బలమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్‌ను కలిగి ఉంది. టీమిండియాను ఓడించడం అంత సులువు కాదు. అయితే జట్టులో జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం మా జట్టుకు కలిసొచ్చే అంశం. బుమ్రా గత రెండేళ్లలో భారత జట్టుకు ఎటువంటి విజయాలను అందించాడో మనకు మనందరికీ తెలిసిందే. అతడి గైర్హాజరును బంగ్లాదేశ్ సద్వినియోగం చేసుకోవాలి. బుమ్రా లేనప్పటికి మహ్మద్ షమీ వంటి స్పీడ్ స్టార్ జట్టులోకి వచ్చాడు. అయితే అతడు ప్రస్తుతం ఫిట్‌నెస్‌తో కొంత ఇబ్బంది పడుతున్నాడు. కానీ అతడు తన రిథమ్‌ను తిరిగి పొందితే, బంగ్లాదేశ్‌కు పెనుముప్పులా మారుతాడని" పీటీఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కైస్ పేర్కొన్నాడు.

**ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025కి బంగ్లాదేశ్ జట్టు**


నజ్ముల్ హొసేన్ శాంటో (కెప్టెన్), సౌమ్య సర్కార్, తాంజిద్ హసన్, తౌహిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్, ఎండీ మహమూద్ ఉల్లా, జాకర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్, రిషాద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, పర్వేజ్ హుసేన్ ఎమాన్, నాసుమ్ అహ్మద్, తాంజిమ్ హసన్ సకిబ్, నహీద్ రాణా.




# మా రెమ్యునరేషన్‌తోనే ఈ బిల్డింగ్ నిర్మించాం

కోలీవుడ్ టాప్ హీరో సూర్య, కార్తీ కుటుంబ సభ్యులు అందరూ చెన్నైలోని ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి కుటుంబ ఆద్వర్యంలో నడుస్తున్న అగరం ఫౌండేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవంలో సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో సూర్య తండ్రి నటుడు శివకుమార్, సోదరి బృందా, జ్యోతికతో పాటు వారి పిల్లలు అందరూ పాల్గొన్నారు. సుమారు ఏడాది తర్వాత ఈ కార్యక్రమం కోసం ముంబై నుండి చెన్నైకి జ్యోతిక పిల్లలతో పాటు వచ్చారు. అగరం ఫౌండేషన్ అనేది నటుడు సూర్య నేతృత్వంలోని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్. గత 20 సంవత్సరాలుగా, అతని కుటుంబ సభ్యులు అట్టడుగు ఆర్థిక వర్గాల విద్యార్థులకు వారి కలలను సాధించడంలో సహాయం చేస్తున్నారు. చెన్నైలో ఫౌండేషన్ కొత్త కార్యాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. తమిళంలో అగరం అంటే 'అ'కారం... అంటే తొలి అక్షరం అని సూర్య తెలిపారు. ఈ ఫౌండేషన్‌కు తెలుగువారు భారీ స్థాయిలో విరాళాలు అందించినట్లు గతంలో సూర్య ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి తమ సొంత డబ్బుతో నిర్మించామన్నారు. సుమారు 20 ఏళ్ల పాటు కష్టానికి ప్రతిఫలం ఈ భవనం అంటూ ఆయన చెప్పుకొచ్చారు. పిల్లల విద్య కోసం తమ సంస్థకు వచ్చిన విరాళాల నుంచి ఒక్క రూపాయి కూడా బిల్డింగ్ నిర్మాణం కోసం ఉపయోగించలేదన్నారు. సినిమా నుంచి తమకు వచ్చిన రెమ్యునరేషన్‌లో కొంత మొత్తాన్ని దాచిపెట్టి నిర్మించామన్నారు. ప్రస్తుతం ఏడాదికి 700-800 మందికి మాత్రమే సహాయం చేయగలుగుతున్నామని ఆయన అన్నారు. భవిష్యత్‌లో ఈ సంఖ్యను పెంచేందుకే ఈ భవన నిర్మాణం చేశామని ఆయన తెలిపారు. సూర్య తండ్రి శివకుమార్ అతని కుటుంబ సభ్యులు చాలా అరుదుగా బహిరంగంగా కనిపిస్తారు. ఈ ఫోటోలలో ఆయన సతీమణి లక్ష్మితో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట వీడియోలతో పాటు ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి.

# షాహిద్‌తో ఉన్న ఈ చిన్నారి గుర్తుందా..?



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ సినిమాలతో కంటే సోషల్ మీడియాతోనే ఎక్కుగా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. హీరోయిన్స్ ఫోటోలను నెటిజన్స్ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తెగ షేర్ చేస్తూ ఉంటారు. సందర్భం ఏదైనా సరే ఆ హీరోల ఫోటోలు, లేదా హీరోయిన్స్ ఫోటోలు నెట్టింట దర్శనమిస్తూ ఉంటాయి. తాజా ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పై ఫొటోలో షాహిద్ కపూర్ తో ఉన్న నటి ఎవరో గుర్తుపట్టారా.? ఆమెకు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉంది. అంతే కాదు నార్త్ లోనూ ఈ భామను ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. 12 ఏళ్ల వయసులోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ను అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టరా.? పెద్ద కష్టమేమీ కాదు. పై ఫొటోలో స్కూల్ డ్రస్ లో క్యూట్ గా ఉన్న ఆ చిన్నది. ఇప్పుడు కుర్రాళ్లను కవ్విస్తున్న హాట్ బ్యూటీ. చేసింది తక్కువ సినిమాలే కానీ తన నటనతో మెప్పించింది. అలాగే విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసి.. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. ఆమె మరెవరో కాదు క్రేజీ భామ అవికా గోర్. చిన్నారి పెళ్లికూతురు సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఈ సీరియల్ తో తెలుగు, హిందీ భాషల్లో అభిమానులను సొంతం చేసుకుంది. ఆతర్వాత టీనేజ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఉయ్యాలా జంపాల సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకోలేకపోతుంది.



# దాన్ని దాచిపెట్టా

సాయిపల్లవి.. ఈ పేరుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దక్షిణ భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె అందం, హుందాతనంకి అభిమానులు ఫిదా అయిపోతుంటారు. గ్లామరస్ రోల్స్‌కి దూరంగా ఉంటూనే తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు సాయిపల్లవి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. అదేంటో కాదు.. ఆమె జాతీయ అవార్డు అందుకోవాలని ఆశపడుతున్నారట. అందుకోసం ఓ వస్తువును కూడా దాచి పెట్టిందట ఈ సుందరి. సాయిపల్లవి నటించిన 'గార్గి' చిత్రానికి జాతీయ అవార్డు వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, చివరకు నిరాశే ఎదురైంది. ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఏం చెప్పిందంటే.. తనకి 21 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వాళ్ల మామ్మ ఓ చీర ఇచ్చిందని.. అది తన పెళ్లిలో కట్టుకోమని చెప్పినట్లు సాయిపల్లవి పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత మూడు సంవత్సరాలకే తాను ఇండస్ట్రీకి వచ్చానని.. వచ్చిన తొలినాళ్లలో ఏదో ఒక ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంటానని నమ్మకం ఉండేదని.. అప్పట్లో జాతీయ అవార్డు ఎంతో గొప్ప కాబట్టి అదే తనని వరిస్తుందని భావించినట్లు తెలిపారు. ఆ అవార్డు అందుకున్న రోజు తాను ఆ చీర కట్టుకుందామని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.



# అదీ నాకు దక్కిన అదృష్టం

తనకు పట్టిన అదృష్టం గురించి నటి మీనాక్షి చౌదరి చెబుతూ తెగ సంబరపడిపోతోంది. కెరీర్ ప్రారంభంలో చిన్న హీరోల సరసన నటిస్తూ మంచి బ్రేక్ కోసం ఎదురుచూసిన ఈ బ్యూటీ ఆ తర్వాత స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం రావడంతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా తెలుగులో మహేష్ బాబు కథానాయకుడిగా నటించిన గుంటూరు కారం చిత్రంలో నటించే అవకాశాన్ని పొందింది. ఆ చిత్రంలో పెద్దగా నటించడానికి అవకాశం లేకపోయినా బాగానే గుర్తింపు పొందింది. కోలీవుడ్‌లోనూ అలాంటి అవకాశంతోనే పాపులర్ అయ్యింది. నటుడు విజయ్ కథానాయకుడిగా నటించిన గోట్ చిత్రంలో ఆయనకు జంటగా నటించే అవకాశం రావడం, అందులోనూ ఈమె పాత్ర ఒక పాట, రెండు మూడు సన్నివేశాలకే పరిమితమైనప్పటికీ గుర్తింపు మాత్రం బాగానే వచ్చింది. అయితే ఈ చిత్రం నటించడానికి అంగీకరించి తొందరపడ్డాను అనే అభిప్రాయాన్ని నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో వ్యక్తం చేయడం విశేషం. ఏదేమైనా సింగపూర్ సలూన్ అనే చిన్న చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. ఆ తర్వాత విజయ్ ఆంటోని కథానాయకుడు నటించిన కొలై చిత్రంలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత గోట్ చిత్రంలో దళపతి విజయ్‌కి జంటగా నటించే అవకాశం వరించింది. అదేవిధంగా దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే ఇటీవల ఈమె తెలుగులో వెంకటేష్ సరసన నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించడంతో చాలా ఖుషీలో ఉంది. కాగా నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ గత ఏడాది తనకు చాలా ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని చెప్పింది. సినిమాల్లో చాలా ఏళు ్లగా అనుభవం ఉన్న చాలామందికి వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు ప్రస్తుతం లభించడం లేదని, అలాంటిది తన కెరీర్ ఆరంభ దశలోనే పలు వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు రావడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. అన్నట్టు ఇటీవల గ్లామర్ విషయంలో ఈ అమ్మడు మోతాదును పెంచిందనే చెప్పాలి.

# లవ్ ఎంటర్‌టైనర్ 'కాలగమనం'



పిపిఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "కాల గమనం'. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాం బర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ.. 'ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి పరిస్థితు లు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లా డుతూ 'లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం గారు మా పోస్టర్‌ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. మార్చి చివరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం' అని తెలిపారు. హీరో రాజా మాట్లాడుతూ.. 'నేను ఈ చిత్రంలో నటించినందుకు గర్వపడుతున్నాను. ఈ చిత్రం తప్పకుండా నాకు ఓ ల్యాండ్ మార్క్ అవుతుందని ఆశిస్తున్నాను'అని పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com